జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

కృష్ణ | గురువారం 17 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :244 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## మెటాను ఇక సాధారణ మధ్యవర్తిగా పరిగణించలేం

- మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందే'
- కేంద్రం కీలక ప్రకటన!
- మెటాను ఇక సాధారణ ఇంటర్మీడియరీగా చూడలేమన్న ప్రభుత్వ వర్గాలు
- లీగల్ ఇమ్యూనిటీపై తుది నిర్ణయం న్యాయస్థానాలదేనని వ్యాఖ్యలు

# లక్ష్యాలు చేరకపోతే సమావేశాలెందుకు?



- ఎస్ఎల్‌బీసీ సమావేశంలో చంద్రబాబు
- 236వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశం
- అన్ని వర్గాలను బలోపేతం చేసేలా రుణాలు అందించాలని బ్యాంకర్లకు చంద్రబాబు సూచన
- రుణాల మంజూరులో కొన్ని బ్యాంకులు వెనుకబడటంపై సీఎం అసంతృప్తి
- రుణాల చెల్లింపులో ఎస్హెచ్‌జీ మహిళలు దేశంలోనే నంబర్-1 అని ప్రశంస
- పీఎం సూర్యఘర్ పథకానికి పెద్దఎత్తున రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి
- కౌలు రైతులకు రుణసాయం పెంచాలని బ్యాంకులకు దిశానిర్దేశం

**అమరావతి**

రాష్ట్రంలోని అన్ని రంగాలను, వర్గాలను బలోపేతం చేసేలా రుణాలను అందించాలని, లక్ష్యాలను చేరుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు పిలుపునిచ్చారు. అమరావతిలో బుధవారం జరిగిన 236వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో ఆయన పాల్గొని, వివిధ అంశాలపై అధికారులకు, బ్యాంకర్లకు కీలక దిశా నిర్దేశం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోలేనప్పుడు ఇలాంటి సమావేశాలు నిర్వహించి ప్రయోజనం ఏముంటుందని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) రుణాల మొత్తం గతంతో పోలిస్తే పెరిగినప్పటికీ, ఆశించిన స్థాయిలో మంజూరు జరగలేదు. కొన్ని బ్యాంకులు ఇంకా వెనుకబడే ఉన్నాయి. ఈ పరిస్థితి మారాలి" అని అన్నారు. పీఎం సూర్యఘర్ పథకంలో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యం ఉందని, ఇందుకు బ్యాంకులు పెద్దఎత్తున రుణాలు అందించి సహకరించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలు రుణాల చెల్లింపులో - మిగతా3లో




## లింగ సమానత్వ సూచీలో 131వ స్థానంలో భారత్

- 'గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్- 2026'ను విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్
- 131వ స్థానంలో నిలిచిన భారత్
- వరుసగా 16వసారి తొలి ర్యాంకు దక్కించుకున్న ఐస్‌లాండ్



# గత ప్రభుత్వంలో పెట్టిన దొంగ కేసులన్నీ ఎత్తివేస్తాం

- భారతి రెడ్డిపై పోస్ట్ పెడితే మా కార్యకర్తనే జైలుకు పంపా
- మహిళల వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించడాన్ని సహించబోమన్న లోకేశ్
- భారతి రెడ్డిపై పోస్ట్ పెట్టిన టీడీపీ కార్యకర్తను జైలుకు పంపించానని వెల్లడి
- డీఎస్సీపై చర్చకు రావాలంటూ జగన్‌కు సవాల్ విసిరిన లోకేశ్
- కోవూరులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న లోకేశ్

**అమరావతి**

రాజకీయాల్లో మహిళల వ్యక్తిగత ప్రతిష్ఠను కించపరిచే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, ఆ బాధ ఎలా ఉంటుందో తాను ప్రత్యక్షంగా చూశానని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఒక మహిళగా తన తల్లి భువనేశ్వరి అసెంబ్లీలో అవమానానికి గురైనప్పుడు ఎంతటి వేదన అనుభవించారో తనకు తెలుసని, అలాంటి పరిస్థితి మరే మహిళకూ రాకూడదనేదే తన లక్ష్యమని అన్నారు. వైఎస్ భారతి రెడ్డి గురించి సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టినందుకు సొంత పార్టీ కార్యకర్తనే జైలుకు పంపించానని లోకేశ్ వెల్లడించారు. రాజకీయాలు, కుటుంబాలు వేరని, తమ పార్టీ మహిళల జోలికి - మిగతా3లో

## భారత్, అమెరికా ఉమ్మడి సైనిక విన్యాసాలు

- ఔలీ కొండల్లో డ్రోన్లు, ఆధునిక ఆయుధాలతో డ్రిల్స్
- ఉత్తరాఖండ్‌లో 'యుద్ధ అభ్యాస్-2026' 22వ ఎడిషన్ ఉమ్మడి సైనిక విన్యాసాలు
- డ్రిల్స్‌లో పాల్గొన్న 600 మంది సైనిక సిబ్బంది
- రాజస్థాన్‌లోని మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో ఆధునిక ఆయుధ వ్యవస్థల ప్రదర్శన




## ఏపీ పోలీసులు ఎఫ్‌బీఐగా
# నటిస్తున్నారు

- ఈ ఆదేశాలు ఎవరిచ్చారు?: జగన్
- చంద్రబాబు ప్రభుత్వంపై వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు
- ఎఫ్‌బీఐగా నటిస్తూ ఏపీ పోలీసులు సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని కోరారని వెల్లడి
- ఇది ప్రభుత్వ ప్రాయోజిత మోసమంటూ జగన్ విమర్శ
- ఈ చర్యతో ఏపీ పరువు తీశారంటూ మండిపడ్డ మాజీ సీఎం
- హామీల అమలుపై దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి హితవు



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ పోలీసులు అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) అధికారులమంటూ నటిస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ సంచలన ఆరోపణలు చేశారు. సోషల్ మీడియా పోస్టులను తొలగించేందుకు రాష్ట్ర పోలీసులు ఇలాంటి చర్యలకు పాల్పడటం దారుణమని, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో జరుగుతున్న ప్రభుత్వ స్పాన్సర్డ్ మోసమని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు బుధవారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. "చంద్రబాబు గారి రెడ్ బుక్ పాలన ఇప్పుడు ప్రపంచస్థాయికి చేరింది. ఇప్పుడు ఏపీ పోలీసులు ఎఫ్‌బీఐగా నటిస్తున్నారు! ఇది నకిలీ గుర్తింపు, కానీ ప్రజాస్వామ్యానికి నిజమైన ముప్పు" - మిగతా3లో




## మక్కాపై డ్రోన్ దాడి యత్నం.. స్పందించిన భారత్

- మక్కా సమీపంలో డ్రోన్ దాడి యత్నంపై భారత్ ఆందోళన
- దాడిని విజయవంతంగా తిప్పికొట్టిన సౌదీ అరేబియా
- ఇది ఉగ్రచర్యేనని, రెచ్చగొట్టే ప్రయత్నమని సౌదీ ప్రకటన
- సౌదీ సార్వభౌమాధికారంపై దాడులను ఖండించిన భారత్

# ఏపీలో 5 వేల శ్రీవారి ఆలయాలు నిర్మిస్తాం

- ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా తిరుమల
- ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియం ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు
- తిరుమలను పవిత్రమైన దివ్యక్షేత్రంగా, ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా అభివద్ధి చేయడమే లక్ష్యం




**తిరుమల**

రాష్ట్రంలో 5 వేల శ్రీవారి ఆలయాల నిర్మాణమే లక్ష్యమని సీఎం చంద్రబాబు వెల్లడించారు. బుధవారం తిరుమలలో పలు అభివద్ధి కార్యక్రమాలను సీఎం ప్రారంభించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్--1 వద్ద ఏర్పాటు చేసిన పిలిగ్రిమ్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియం, రిలయన్స్ ఫౌండేషన్, భారత్ బయోటెక్ సంస్థలు అందించిన 32 ఎలక్ట్రిక్ బస్సులను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. తిరుమలను పవిత్రమైన దివ్యక్షేత్రంగా, ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా అభివద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. తిరుమలలో భక్తులకు మెరుగైన అనుభూతిని అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఆధ్యాత్మికత, సేవాభావం, ఆధునిక సాంకేతికతను సమన్వయం చేస్తామని చెప్పారు. తిరుమల కొండల్లో 89.5 - మిగతా3లో

## కన్నడ లెజెండ్ అనంత్ నాగ్‌కు 'దాదాసాహెబ్ ఫాల్కే' పురస్కారం

- భారతీయ సినిమాకు చేసిన సేవలకుగాను ఈ పురస్కారం..
- సెప్టెంబర్ 22న గుజరాత్‌లో అవార్డు ప్రదానం
- అనంత్ నాగ్‌ను అభినందించిన ప్రధాని నరేంద్ర మోదీ
- 300కి పైగా చిత్రాలు, 'మాల్గుడి డేస్'తో దేశవ్యాప్త గుర్తింపు



# పటిష్టంగా పనిచేసే ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం

విలీన మండలాల్లో రెప రెపలాడిన పసుపుజెండ తెదేపాలోకి "క్యూ" కట్టిన వైకాపా కార్యకర్తలు

పార్టీ సిద్ధాంతాలు మేరకు పార్టీ నాయకత్వంతో కలసి పనిచేయాలి రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కోట్ని బాలాజీ మరియు స్థానిక సంస్థలు ఎన్నికల పరిశీలకులు కుడుపూడి సత్తిబాబు





**కూనవరం సెప్టెంబర్ 16. ప్రజా జ్యోతి** స్థానిక సంస్థల ఎన్నికలను పార్టీ శ్రేణులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పిలుపునిచ్చారు. కూనవరం మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం కార్యక్రమాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశాల్లో ఆమె పాల్గొన్నారు. నియోజక వర్గ పార్టీ పరిశీలకులు కోట్ని బాలాజీ మరియు స్థానిక సంస్థలు ఎన్నికల పరిశీలకులు కడుపూడి సత్తిబాబు ల సౌజన్యంలో నిర్వహించిన సమావేశాల్లో తొలుత ఆమెకు పార్టీ శ్రేణులు అభిమానులు సాదర స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన మండల పార్టీ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం లో ఆమె మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తను గుర్తించి వారి రాజకీయ భవిష్యత్తుకు మంచి బాటలు పడే రోజుకు సమీపించాయన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అనుసరించాల్సిన విధి విధానాలపై క్షుణ్ణంగా వివరించారు. ప్రతీ బూత్ లో అత్యధిక మెజారిటీ ఓట్లు సాధించేలా కృషి చేయాలని సూచించారు. దానికి గానూ తనవంతుగా ఏమి చేయాలో అంతా ఎలాంటి లోపంలేకుండా చిత్తశుద్ధితో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే పోలవరం జిల్లా వ్యాప్తంగా ఎన్నికల హామీలు మేరకు అన్నింటినీ అమలు చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా ఎన్నికల్లో ఇవ్వని హామీలు కూడా అమలు చేసిన ఘనత కూటమిదే అన్నారు.

**ఐకమత్యంగా ఉంటూ కూటమి ధర్మాన్ని పాటిద్దాం**

కార్యకర్తలకు సముచిత స్థానం అందించే పార్టీ తెదేపా అని నియోజక వర్గ స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు కడు పూడి సత్తిబాబు మరియు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కోట్ని బాలాజీ లు స్పష్టం చేశారు., కూనవరం మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో వారు పలు సూచనలు సలహాలు చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని కోరారు. ప్రతీ కార్యకర్త కష్టం అన్నీ తనకు తెలుసని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. కార్యకర్తలు వారు కష్టపడ్డ విధానాల ప్రకారం వారికి గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. త్వరలో జరగ బోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ధర్మానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అధిష్టానం ఆదేశాలు ప్రకారం కూటమికి కేటాయించిన స్థానాలను వారికి కేటాయించి





మిగిలిన స్థానాల్లో పోటీచేయాల్సి ఉంటుందన్నారు. ఆయా స్థానాల్లో పోటీచేసే ఆసక్తిగల అభ్యర్థులు పూర్తి వివరాలతో త్వరలో రంపచోడవరం లో ఏర్పాటు చేసే సమావేశానికి ఆశావహులు అందరూ హాజరు కావాలని కోరారు.

**రెపరెపలాడిన తెలుగు దేశం జెండా ఆవిష్కరణ**

కూనవరం మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఉత్సాహం ఆశాజనకంగా ఉందని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. కూనవరం మండలం ముల్లూరు మరియు రేపాక గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా స్తూపం ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు హాజరైన ఆమెకు పార్టీ శ్రేణులు అభిమానులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆమెచేతులు మీదుగా తెలుగుదేశం పార్టీ జెండా స్తూపం ఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ వార్డులో తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎంతగా పనిచేస్తే అంత గుర్తింపు ఇచ్చే పార్టీ తెలుగుదేశం అన్నారు. ప్రతీ కార్యకర్త అకుంఠిత దీక్షతో అన్ని ఎన్నికల్లో జెండా ఎగిరేలా చైతన్యం చేశారు.

**తెదేపాలోకి "క్యూ" కట్టిన వైకాపా కార్యకర్తలు**

పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి వచ్చేవారికి సాదర స్వాగతం ఇస్తామని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. కూనవరం మండలంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర రావు ఆధ్వర్యంలో తెదేపాలోకి "క్యూ" కట్టిన కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు నచ్చి ప్రాముఖ్యంగా పార్టీ సిద్ధాంతాలు నచ్చి



పార్టీలోకి వచ్చే వారికి మంచి భవిష్యత్తు ఉందని పేర్కొన్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారు స్థానిక శ్రేణులను కలుపుకొని పనిచేయాలని సూచించారు. అలాగే రానున్న ఎన్నికల్లో వారు కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు. అప్పుడే వారి సామర్థ్యం ఎంతో ఏమిటో అనేది తెలుస్తుందన్నారు. అనంతరం ఆమె వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో తనవంతుగా బాధ్యతగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబురమేష్, వంతల రాజేశ్వరి, నియోజక వర్గ పార్టీ పరిశీలకులు కోట్ని బాలాజీ, స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు కుడుపూడి సత్తిబాబు, ఏపీ ఎల్ ఎల్ సి. డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర రావు, షేక్ రసూల్, పోడియం అప్పారావు, సోమక సత్యనారాయణ, జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి సొసైటీ చైర్మన్ తోటకూరి వెంకటేశ్వరరావు మాజీ పార్టీ అధ్యక్షుడు గాడే సు ల ప్రేమ్ చందు, మోసం రాము పార్టీ శ్రేణులు వివిధ అనుబంధ కమిటీల సభ్యులు అధిక సంఖ్యలో అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏల నిరవధిక సమ్మె



**దువ్వూరు, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి )** రాష్ట్రంలోని గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఏపీ వీఆర్ఏ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు బుధవారం దువ్వూరు తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో మండలంలోని వీఆర్ఏలు కలిసి నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం అధ్యక్షులు సంపత్ మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని. నామినీ ప్రాతిపదికన పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలి. అర్హత కలిగిన వారికి వీఆర్వో, వాచ్ మెన్లు, ఆఫీస్ సబార్డినేట్ తదితర పదోన్నతులు కల్పించాలి. విధి నిర్వహణలో మరణించిన వీఆర్ఏల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు కల్పించాలని. తదితర పెండింగ్ సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని కోరారు. మా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు, ఈ సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమ్మెలో విఆర్ఏలు దస్తగిరి, నిజాం, సుబ్బారాయుడు, మహాలక్ష్మి, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెన్యూవల్ విధానం వద్దేవద్దు!..

**కొత్తగాటెండర్లుపిలిచిన తర్వాతే వైన్ షాప్ రన్ చేయాలి?..**

**రేఖపల్లి గ్రామస్తులు!..**



**వి. ఆర్. పురం, సెప్టెంబర్16(ప్రజాజ్యోతి ప్రతినిధి)**రెన్యూవల్ విధానం వద్దని, కొత్తగాటెండర్ల తర్వాతే వైన్ షాపు రన్ చేయాలని, రేఖపల్లి గ్రామస్తులు సూచించారు. బుధవారం, రేఖపల్లి సచివాలయంలో పీసా గ్రామసభ, పీసా అధ్యక్ష కార్యదర్శులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గ్రామసభకి రేఖపల్లి గ్రామస్తులు, పాల్గొని రెన్యూవల్ విధానం వద్దేవద్దని, తేల్చిచెప్పారు. వైన్ షాపు మెయిన్ రోడ్డుకు, గవర్నమెంట్ హాస్పిటల్ కు, సాయిబాబా గుడిదగ్గరలో, ఉండటం వలన పాదాచార్యులు వాహనదారులు హాస్పిటల్ కి వచ్చేరోగులకు, సమస్యలు వస్తున్నాయని, రెన్యూవల్, విధానాన్ని ఆపాలని రేఖపల్లి పిసా అధ్యక్ష, కార్యదర్సులకి, పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు ఇవ్వడం జరిగిందని, వివరించారు. గ్రామస్తుల అభిప్రాయానికి వ్యతిరేకంగా వైన్ షాపులు నడపాలని చూస్తే గ్రామస్తులంతా ఏకమై ఆందోళనలు, రాస్తారోకోలు, చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కుల పెద్దలు, యువకులు మహిళలు తదితరులు హాజరయ్యారు.

## పోషక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం........

**బహుమతులు అందజేస్తున్న సీడీపీఓ..**





**చాగలమర్రి , సెప్టెంబర్ 16( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** గర్భిణులు, బాలింతలు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఐసీడీఎస్ సీడీపీఓ తేజేశ్వరి అన్నారు. బుధవారం చాగలమర్రి పట్టణంలోని 17వ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలను నిర్వహించి, బాలింతలకు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంట్లోనే తక్కువ ధరలో దొరికే వాటితో పౌష్టికాహారాన్ని తయారు చేసుకోవాలన్నారు. ఏ ఆహారంలో ఎలాంటి పోషకాలుంటాయో వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోషక ఆహార స్టాల్ విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం మంచి పోహకాలున్న వంటలు చేసిన వారికి బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుశీల, హెల్త్ అసిస్టెంట్ మనోహర్, అంగన్వాడీ టీచర్ చంద్రకళ, గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురంలో వినాయక ఊరేగింపు ప్రశాంతంగా కానిస్టేబుల్ వెంకటేశ్వర్లను అభినందించిన గ్రామస్తులు



**బేతంచర్ల: సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి)**బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో వినాయక విగ్రహాల ఊరేగింపు సందర్భంగా పోలీసులు పకడ్బందీగా బందోబస్తు నిర్వహించారు. డోన్ డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు, సీఐ డి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ రమేష్‌బాబు పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించారు. గ్రామంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టి, ఊరేగింపు ప్రశాంతంగా సాగేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా విలేజ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధతో విధులు నిర్వహిస్తూ, చిన్నపాటి సమస్యకు కూడా తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించారు. విధి నిర్వహణలో వెంకటేశ్వర్లు చూపిన అంకితభావం, సమయస్ఫూర్తి, అప్రమత్తతను గ్రామస్థులు ప్రశంసించారు. వినాయక ఊరేగింపు ప్రశాంతంగా, సజావుగా ముగియడంలో ఆయన అందించిన సేవలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## తల్లి బిడ్డల ఆరోగ్యమే లక్ష్యం - ఐసీడిఎస్ సూపర్ వైజర్ సౌజన్య



**దువ్వూరు, సెప్టెం బర్ 16( ప్రజా జ్యోతి)** మండలం పరిధిలోని గుడిపాడు సెక్టార్‌లోని ఎస్.టి పల్లె గ్రామం లోని అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాల కార్యక్రమాన్ని సూపర్ వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సెప్టెంబర్ 9 వ తేదీ నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు పోషణమాసోత్సవాలు కార్యక్రమాన్ని ప్రతి సంవత్స రం అంగన్వాడీ కేంద్రంలో నెల రోజులపాటు జరుపుకుం టామని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యము "మన అంగన్వాడి మన బాధ్యత" అని అంగన్ వాడీ కేంద్రాలను కేవలం పోషకా హార పంపిణీ కేంద్రాలుగా కాకుండా, సమాజ భాగస్వామ్యం తో కూడిన సంరక్షణ, ఆరోగ్య కేంద్రాలుగా మార్చడమే దీని లక్ష్యం అని, చిరుధా న్యాలు (మిల్లెట్స్), పప్పుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, మరియు ప్రోటీన్లు ఎక్కువగా ఉండే స్థానిక ఆహార పదార్థాలు, అలాగే గర్భవతులకు, బాలింతలకు, మరియు ఆరు నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ ప్రకారము పౌష్టికాహారాన్ని అందించడము మరియు అంగన్వాడీ కేంద్రాలలో 3 నుండి 6 సంవత్సరాల చిన్నారు లకు, మెనూ ప్రకారం నాణ్యమైన, వేడివేడి పౌష్టికాహారాన్ని అందించడం. మరియు సమాజ భాగస్వామ్యం అంగన్ వాడీ కేంద్రంలో కమిటీలను బలో పేతం చేసి, పర్యవేక్షణలో స్థానిక ప్రజలను భాగస్వామ్యం చేయడం. 6సంవత్సరాల లోపు పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు అవసరమైన పోషణ, ఆటల ద్వారా కూడిన విద్యను (ఈసిసిఈ) అందించడం, ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పిఎంఎంవివై) -గర్భిణులు, బాలింతల సంరక్షణకు ఆర్థిక సహాయం అందించే పిఎంఎంవివై కి అర్హులైన మహిళ లందరినీ నమోదు చేయడం, ఐ వి ఆర్ కాల్స్ గురించి, పోషణ వాటిక ద్వారా అంగన్వాడి కేంద్రం లోనే కూరగాయలు, ఆకుకూరలు, మునగాకు పొడిని తయారుచేసి వాటి యొక్క వినియోగాన్ని సూపర్వై జర్ సౌజన్య అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ కార్యకర్త స్వర్ణలత ,ఆయా సుహాసిని పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యములో గణేష్ నిమజ్జనం

**- గంగ ఒడికి చేరిన గణనాథుడు.....**

**నిమజ్జనం చేస్తున్న శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మండ్రు వినోద్ కుమార్ ........**



**చాగలమర్రి , సెప్టెంబర్ 16( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి పట్టణంలో వినాయక నిమజ్జనం వేడుకలు బుధవారం అత్యంత భక్తి, శ్రద్ధలతో సాగాయి. పట్టణంలోని శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవస్థానం వద్ద కొలువు దీరిన వినాయకుడిని మేళతాళాల మధ్య గ్రామోత్సవం నిర్వహించారు. చాగలమర్రి కి సమీపంలోని కడప జిల్లా ఇడమడక వద్ద గల కేసీ కెనాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిమజ్జన ఉత్సవాన్ని డ్రోన్ కెమెరా నిఘాలో డీసీఆర్‌బి సిఐ జయరాముడు, ఎస్ఐ రాజారెడ్డి ప్రత్యేక పోలీసు బలగాలు, పోలీస్ సిబ్బందితో పర్యవేక్షించారు. అలాగే నిమజ్జనం వద్ద ఎలాంటీ అవాంచనీయమైన సంఘటనలు స్థానిక పోలీస్ అధికారులతో పాటు, మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూర్ రూరల్ సిఐ శివశంకర్, ఎస్ఐ రాజారెడ్డిలు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ కమిటీ సభ్యులు శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మండ్రు వినోద్ కుమార్ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సహకరించండి..



**రాజకీయ పార్టీలతో సమావేశమైన ఎంపీడీవో .....**

**చాగలమర్రి , సెప్టెంబర్16 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** త్వరలో జరగనున్న ఎంపిటిసి జడ్పిటిసి సాధారణ ఎన్నికలకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని ఎంపీడీవో తాహీర్ హుస్సేన్ కోరారు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి అన్ని పార్టీల రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 48 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు వాటి వివరాలను ప్రతి ఒక్క పార్టీకి అందజేశామని అందులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు అందరి సహకారంతో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రకటిబందీగా నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏవో రాజేంద్రప్రసాద్ టిడిపి నాయకులు ఎంఎస్అన్సర్ భాష కొలిమి హుస్సేన్ వల్లి జెట్టి నాగరాజు మౌలాలి అజీమ్ గఫార్ అని వైసిపి నాయకులు ఖాదర్బాషా , మదర్ వలి , షబ్బీర్ ఇబ్రహీం , బబ్లు , జనసేన నాయకులు రామిశెట్టి కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డితో మాజీ సభాపతి తమ్మినేని భేటీ

– జిల్లాలో వైసీపీ బలోపేతంపై జగన్‌తో చర్చించిన తమ్మినేని సీతారాం
– రాజకీయ పరిస్థితులు ,పార్టీ అంతర్గత అంశాలపై సుదీర్ఘ చర్చ



**తాడేపల్లి , ప్రజాజ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేయడంతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా ఎదుర్కొనే అంశాలపై పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో మాజీ సభాపతి,వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీకాకుళం వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు తమ్మినేని సీతారాం చర్చించారు.బుధవారం తాడేపల్లిలో తనయుడు, వైఎస్సార్‌సీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్‌తో కలిసి జగన్‌ను ఆయన కలిశారు.ఈ సందర్భంగా శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు ఆమదాలవలస నియోజకవర్గంలో పార్టీ ప్రస్తుత పరిస్థితి, క్షేత్రస్థాయిలో క్యాడర్ బలం, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలను తమ్మినేని సీతారాం సుమారు రెండు గంటలపాటు జగన్‌కు వివరించారు.జిల్లాలో ప్రస్తుతం పార్టీ తరపున చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై నిర్వహిస్తున్న పోరాటాలు,రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై కూడా చర్చించారు.ముఖ్యంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్టం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు నేతలు చర్చించారు.భవిష్యత్తులో జరిగే ప్రతి ఎన్నికను సమర్ధవంతంగా ఎదుర్కొనేలా పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని వైఎస్ జగన్ సూచించారు.జిల్లాలో పార్టీ క్యాడర్‌ను ఐక్యంగా సమన్వయం చేసుకుంటూ వైఎస్సార్‌సీపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని తమ్మినేని సీతారాంకు జగన్ సూచించారు. రానున్న రోజుల్లో ప్రజల్లో విస్తృతంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ప్రజా పోరాటాలను మరింత విస్తృతం చేయాలని పేర్కొన్నారు.వీటితోపాటు రాబోయే 2029 ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి స్థానంలో ఎటువంటి మార్పు ఉందని, తమ్మినేని కే ఎంపీ అభ్యర్థి స్థానం ఖరారు అని జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా యువజన విభాగం నేతగా తమ్మినేని చిరంజీవి నాగ్ పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలు, లక్ష్యాలను యువతలోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని జగన్ సూచించారు.యువతను పార్టీతో అనుసంధానం చేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను బలోపేతం చేయాలన్నారు

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన శ్రీనివాసరావుకు ఘన సన్మానం



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండలం సి రాయవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తూమురౌతు శ్రీనివాసరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై సన్మానం పొందిన సందర్భంగా గ్రామంలో ఘనంగా సన్మానించారు ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు,గ్రామ పెద్దలు,విద్యా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన శ్రీనివాసరావును శాలువాతో సత్కరించి అభినందించారు.ఇటీవల కాకినాడ జిల్లా అధికారులు,ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా,కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు,జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్,జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ చేతుల మీదుగా శ్రీనివాసరావు సన్మానం పొందారు.తమ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం గ్రామానికి ఎంతో ప్రతిష్టాత్మకమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని,ఉపాధ్యాయులు కూడా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.విద్యార్థినీ విద్యార్థులను విద్యతో పాటు క్రమశిక్షణ,నైతిక విలువలు కలిగిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆకాంక్షించారు.

## భట్టిప్రోలు సీతారామయ్య కి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పాటు పలువురు నాయకులు ఘన నివాళులు ...!!

**జి.కొండూరు :(సెప్టెంబర్ 16,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు)**జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, జి.కొండూరు మండల నాయీ బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు, టీడీపీ 132వ బూత్ ఇంచార్జి, జి.కొండూరు మండల నాయీ బ్రాహ్మణ సంఘం మండల శాఖ అధ్యక్షులు భట్టిప్రోలు నాగేంద్ర తండ్రి భట్టిప్రోలు సీతారామయ్య (66) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈ నేపథ్యంలో బుధవారం నిర్వహించిన సీతారామయ్య సంస్మరణ కార్యక్రమానికి మైలవరం శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు హాజరయ్యారు. సీతారామయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భట్టిప్రోలు నాగేంద్ర తో పాటు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పరామర్శించారు. సీతారామయ్య మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఇంచార్జి ఎంపీడీవో సమావేశం



**కంబదూరు సెప్టెంబర్: 16 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కంబదూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఇన్‌చార్జి ఎంపీడీవో తిప్పయ్య సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి సూచనలు, సలహాలను స్వీకరించారు. ఓటర్ల సంఖ్య పెరగడంతో గతంలో ఉన్న 53 పోలింగ్ కేంద్రాలను 56కు పెంచినట్లు తిప్పయ్య పేర్కొన్నారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో పలువురు రాజకీయ పార్టీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి న్యూస్ కథనానికి స్పందన నీటి సమస్య పై స్పందించిన అల్లూరి విక్రమాదిత్య



**తాళ్లపూడి, సెప్టెంబర్ 16, ప్రజాజ్యోతి న్యూస్** అన్నదేవరపేట గ్రామపంచాయతీ పరిధి సూరయ్యపేటలో నెలకొన్న తాగునీటి సమస్యపై ప్రజా జ్యోతి దినపత్రికలో వచ్చిన కథనంపై టీడీపీ యువనాయకుడు అల్లూరి విక్రమాదిత్య స్పందించారు.గత పది రోజులుగా తాగునీటి సమస్యతో స్థానికులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన ఈ విషయాన్ని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వారం రోజుల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు అల్లూరి విక్రమాదిత్య తెలిపారు.అనంతరం సూర్యపేటలో ఏర్పాటు చేసిన వినాయకుడిని ఆయన దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు ముళ్లపూడి శ్రీరామచంద్రమూర్తి, మాజీ ఎంపీటీసీ పెదపాటి కృష్ణమోహన్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు


## విద్యార్థులకు 1098 112 టోల్ ఫ్రీ నెంబర్లు పై అవగాహన కార్యక్రమం



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి లో శ్రీ ,శిశు సంక్షేమ మరియు సాధికారత కార్యాలయం జిల్లా బాలల పరిరక్షణ విభాగం లోని భాగంగా చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక లక్కిరెడ్డిపల్లి గ్లోబల్ పబ్లిక్ స్కూల్ గుడ్ల వారి పల్లి నందు విద్యార్థులకు 1098,112 టోల్ ఫ్రీ నెంబర్ల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం చేశారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ పుష్పలత మాట్లాడుతూ నేటి బాల బాలికల రక్షణ పరమైన చర్యలకు 1098కు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపార అదేవిధంగా జిల్లాలో బాలవిహాలను అరికట్టాలని తెలిపారు.0 టు 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకి ఎటువంటి ఇబ్బందులు ఉన్న సమాచారం ఇవ్వాల్సిందిగా చెప్పడం జరిగింది అలాగే పుష్పలత మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు లేనివారు ఎవరైనా ఉంటే దత్త అప్లై చేసుకోవచ్చు.తల్లిదండ్రులు లేని పిల్లలకి స్కాలర్షిప్ గురించి వివరించారు బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు సేవలు మరియు సహాయ మార్గాలు వివరించారు అలాగే ఫోక్సో యాక్ట్ సంబంధించి వివరించారు ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

– సీతారాం తో పాటు తనయుడు , యువనేత చిరంజీవి నాగ్
– నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, పార్టీ అంతర్గత అంశాలపై సుదీర్ఘ చర్చ



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** వైఎస్సార్సీపీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ స్పీకర్, వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం, యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, నాయకుల మధ్య సమన్వయం, పార్టీలో జరుగుతున్న అసమతుల్యత తదితర అంశాలపై వారు జగన్మోహన్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు.నియోజకవర్గంలో పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం పెంచడంతో పాటు, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అంశాలపై కూడా చర్చించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలని ,వ్యక్తిగత దూషణలకు ఎటువంటి తావులేదని , పార్టీ బలోపేతం ధ్యేయంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

**రాబోయే ఎన్నికల్లో తమ్మినేనికే ఎంపీ అభ్యర్థి స్థానం:**

రాబోయే ఎన్నికలకు సంబంధించి కీలక అంశం కూడా ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. ఎంపీ స్థానం విషయంలో ఎలాంటి మార్పు ఉండదని, తమ్మినేని సీతారాంకే ఎంపీ అభ్యర్థి స్థానం ఖరారైనట్లు వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేసినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. దీంతో తమ్మినేని సీతారాం అనుచరులు, పార్టీ శ్రేణుల్లో ఈ అంశంపై ఆసక్తి నెలకొంది. యువనేత చిరంజీవి నాగ్ కు సముచిత స్థానం లభిస్తుందని పేర్కొన్నారు.

## ఓజోన్ పొరను కాపాడుకుందాం భూమిని రక్షిద్దాం.......

ఓజోన్ ఆకృతిలో విద్యార్థులు......



**చాగలమర్రి, సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ఓజోన్ పొరను కాపాడుకుందాం.. భూమిని రక్షిద్దామని చిన్నవంగలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ గుప్త తెలియజేశారు. మండలంలోని చిన్నవంగలి గ్రామంలో ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఓజోన్ ఆకృతిని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓజోన్ పొర అనేది భూమి చుట్టూ ఏర్పడిన సహజ కవచమన్నారు. సూర్యుని నుంచి వచ్చే అతి నీల లోహిత కిరణాలను నిరోధిస్తుందని తెలిపారు. ఇలాంటి ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉం దని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, నాగేంద్రకుమార్, సుబ్బా రెడ్డి, వైదేహి, వెంకటరామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి,హరిబాబు,విజయలత,షబిరున్,విద్యార్థులు పాల్గొన్నారు

## గణేష్ నిమజ్జన వేడుకల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి





**రామాపురం సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామపురం మండల కేంద్రమైన రామాపురం లో గౌతం హైస్కూల్ నందు ఏర్పాటుచేసిన భారీ గణేష్ విగ్రహ నిమజ్జన కార్యక్రమం ఈరోజు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ వద్ద ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం నిమజ్జనం లక్కిరెడ్డిపల్లె వద్ద ఉన్నా దొర్లి చెరువు దగ్గర నిమజ్జన కార్యక్రమం చేశారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో వచ్చిన వారందరికీ రమేష్ రెడ్డి కుటుంబ సభ్యులు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.బ్యాండ్ మేళాలతో అంగరంగ వైభవంగా పురవీధులలో గణేశుని ఊరేగించారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ గణేష్ ని మనసారా ప్రార్థిస్తున్నానుఅని అన్నారు. ఈ కార్యక్రమంలో యం ల్ వెంకట్రామిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి రవికుమార్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు గౌతమ్ స్కూల్ ప్రిన్సిపల్ షఫీ,విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాలకొల్లు ప్రభుత్వ కళాశాలలో దివీస్ లాబొరేటరీస్ క్యాంపస్ డ్రైవ్.

## 41 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక.


**పాలకొల్లు, ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం సెప్టెంబర్ 16:** పాలకొల్లు లోని శ్రీ ఏ ఎస్ ఎన్ ఎం ప్రభుత్వ కళాశాల నందు జవహర్ నాలెడ్జ్ సెంటర్ -- ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో దివిస్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు సంబంధించిన క్యాంపస్ డ్రైవ్‌ను బుధవారం విజయవంతంగా నిర్వహించారు. దివిస్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన హెచ్ ఆర్ శ్రీ రాజేష్ సంస్థ కార్యకలాపాలు, ఉద్యోగ అవకాశాలు, నియామక ప్రక్రియ, ఉద్యోగ బాధ్యతలు, సంస్థలో ఉన్న కెరీర్ అవకాశాలను అభ్యర్థులకు వివరించారు. అనంతరం వివిధ దశల్లో ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో సుమారు 63 మంది విద్యార్థులు పాల్గొనగా, వివిధ దశల ఎంపిక ప్రక్రియ అనంతరం 41 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా కె రత్నమాణిక్యం మాట్లాడుతూ, విద్యార్థులు తమ విద్యార్హతలకు అనుగుణంగా లభిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం విద్యార్హతలు మాత్రమే కాకుండా, సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్య పరిష్కార సామర్థ్యం, టీమ్ వర్క్ మరియు వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రముఖ సంస్థల్లో ఉద్యోగం పొందడం విద్యార్థుల కెరీర్‌కు మంచి ప్రారంభమని, అయితే ఉద్యోగంలో చేరిన




తరువాత నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. కళాశాలలో అందిస్తున్న జె కె సి మరియు ప్లేస్‌మెంట్ సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని, తమ ప్రతిభను నిరూపించుకోవాలని ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి ఎదిగి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కళాశాల యాజమాన్యం తరపున దివిస్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో జె కె సి -- ప్లేస్మెంట్ సెల్ చేస్తున్న కృషిని అభినందించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ టి. కృష్ణ, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డా బూసి వెంకటస్వామి, అకడమిక్ కోఆర్డినేటర్ శ్రీమతి జి సుమలత, జె కె సి కోఆర్డినేటర్ శ్రీ కె శామ్యూల్, డాక్టర్ ఎం రామకృష్ణ,శ్రీ జి డి శ్రీనివాస్, శ్రీమతి ఎం ఎల్ డి శిరీష, డా వి డి వి విజయ లక్ష్మి, డీ మన్మధరావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో** **సుబ్బు** వాసవి కళ్యాణ మండపం (అమ్మవారి శాల)పామిడి నందు ఈ నెల (20-09-2026). 16. వ తేదీ ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి. వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మరియు లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల కంటి ఆపరేషన్లకు ఉచితముగా ఆపరేషన్లు చేస్తారు. శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్య స్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు. కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు . ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటు వంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు కోరారు.

## డోన్,కోట్లగణేష్ ఉత్సవాలు విద్యార్థులకుప్రతిభా పోటీలు



**డోన్ (ప్రజా జ్యోతి )సెప్టెంబర్ 16** నంద్యాల జిల్లాడోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి, నిర్వహిస్తున్నగణేష్ ఉత్సవాలు మూడవ రోజు విద్యార్థుల కోసం వ్యాసరచన, వక్తృత్వ పోటీలునిర్వహించారు. ఈ పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. వ్యాసరచన పోటీలో,వక్తృత్వ పోటీలో ఎక్కువ శాతం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ ఆలోచనా శక్తి, సృజనాత్మకత, వక్తృత్వ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు విద్యార్థులకు ప్రత్యేకంగా వేదిక కల్పించడంతో పట్టణంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుంచి మంచి స్పందన వ్యక్తమైంది. అంతేకాకుండా డోన్ తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు వినాయకుని విగ్రహమునకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది ఐదు రోజులపాటు వినాయకుడు పండుగ సందర్భంగా పూజ,మరియు వివిధ రకాలైన ప్రోగ్రామ్స్ మ్యాజిక్, నృత్యం, అన్నదాన కార్యక్రమాలు జరుగుచున్నవి అని తెలిపారు, జై గణేశా, జై జై గణేశా గణపతి పప్పా మోరియా అంటూ సందడే సందడి, చేస్తున్నారు,

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి రెడ్‌క్రాస్ అండ

### కట్టుబట్టలతో మిగిలిన ఐదుగురు ఆడపిల్లల కుటుంబానికి నిత్యావసరాల అందజేత

**బాపట్ల సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి బాపట్ల జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అండగా నిలిచింది. బాపట్ల పట్టణంలోని మూడో వార్డు రెల్లికాలనీకి చెందిన మిట్టా నాగలక్ష్మి నివాసం ఇటీవల అగ్నిప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఇంట్లోని సామాగ్రితో పాటు స్థలం అమ్ముకున్న డబ్బు, తల్లి వడి సొమ్ము కూడా అగ్నికి ఆహుతయ్యాయి. ఐదుగురు ఆడపిల్లలతో ఉన్న నాగలక్ష్మి కుటుంబం కట్టుబట్టలతో మిగిలి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు వెంటనే స్పందించారు. కుటుంబానికి అవసరమైన గృహోపకరణాలు, బ్లాంకెట్లు, టార్పాలిన్ పట్టా, నిత్యావసర సరుకులను అందజేశారు. అదే ప్రాంతంలోని పక్కనే ఉన్న పూరిగుడిసెకు కూడా ముందస్తు జాగ్రత్తగా టార్పాలిన్ పట్టాను అందించి, వర్షాల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అవసరమైన కనీస సదుపాయాలను సమకూర్చడం ద్వారా




రెడ్‌క్రాస్ తన మానవతా సేవా దృక్పథాన్ని చాటుకుంది. అగ్నిప్రమాదం వంటి విపత్తుల సమయంలో బాధితులకు తక్షణ సహాయం అందించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రెడ్‌క్రాస్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ నారాయణ భట్టు, విపత్తుల నిర్వహణ కోఆర్డినేటర్ రమణబాబు, డీఎఫ్ఓ రాజేష్, శ్రీమతి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా జనసేన పార్టీ

-ప్రమాదవశాత్తు మృతి చెందిన కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన కార్యకర్త శ్రీ అరుణ్ కుమార్ గారు.

-రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ చెక్ పంపిన జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు.

**సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-**బ్రహ్మసముద్రం మండలం, ఎరాడికెర గ్రామం వెళ్లి కుటుంబాన్ని పరామర్శించిన ఉమ్మడి అనంతపురము జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్‌బి గారు...శ్రీ అరుణ్ కుమార్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శ్రీ టి.సి.వరుణ్ గారు, జనసేన నాయకులు బాధిత కుటుంబానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చిన శ్రీ టి.సి.వరుణ్ గారు, కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ బాల్యం రాజేష్ గారు,ఈ కార్యక్రమంలో వివిధ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు, జిల్లా కమిటీ సభ్యులు, మండలాల అధ్యక్షులు, నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.





## వైసీపీ నాయకులు గెద్దాడ ఏకలవ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన నరేష్ రాజు.




**పోడూరు. ప్రజాజ్యోతి. రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 16,** పోడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు, పండితవిల్లూరు సొసైటీ మాజీ అధ్యక్షులు గెద్దాడ ఏకలవ్య నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. రాష్ట్ర మాజీ మంత్రి, చెరుకువాడ శ్రీ రంగనాథరాజు తనయులు చెరుకువాడ వెంకట నరసింహారాజు (నరేష్ వర్మ) బుధవారం పండితవిల్లూరు వచ్చి ఏకలవ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఏకలవ్య చిన్న వయసులోనే ఆకస్మికంగా మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి ఏకలవ్య పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేశారని కొనియాడారు. ఏకలవ్య కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని నరేష్ వర్మ ధైర్యం చెప్పారు. ఏకలవ్య చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి నరేష్ వర్మ పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నరేష్ వర్మ తో పాటు పోడూరు జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు, మాజీ సర్పంచ్ ఇళ్ల లక్ష్మి చంద్రిక శ్రీనివాస్, ఎంపీటీసీ ఇందుకూరి వరహాలు రాజు, వైసిపి నాయకులు గుబ్బల వీర బ్రహ్మం, పోతుమూడి రామచంద్రరావు, సదమళ్ళ నాగరాజు, గొట్టుముక్కల ఏసురత్నం గొట్టుముక్కల సునీల్ వర్మ, సదమల్ల వెంకటేష్ , కడలి వెంకటేశ్వర రావు తదితరులు ఏకలవ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## వర్షాభావ పరిస్థితులపై రైతులతో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ముఖాముఖి



**బాపట్ల సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వర్షాభావ పరిస్థితులతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అప్పికట్ల, భర్తిపూడి, గుడిపూడి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. జిల్లా, మండల స్థాయి వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పంట పొలాలను స్వయంగా పరిశీలించి, సాగు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎల్,నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటల సాగు, నీటి లభ్యత, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే రైతులతో నేరుగా మాట్లాడారు. పొలాల్లోని పరిస్థితులను పరిశీలించిన ఆయన, రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల అధికారులు, రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు ఐడెంటి కార్డుల అందజేత.




**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 16.** మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలను అనుసరించి పోడూరు మండలం తూర్పుపాలెం వైసీపీ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన సమావేశంలో పోడూరు, ఆచంట మండలాలకు సంబంధించి పార్టీ పదవులు వివిధ హోదా కలిగిన అనుబంధ సంఘాల నాయకులకు ఐడెంటి కార్డులను మాజీ మంత్రి పిఏసి సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు అందజేశారు. ఈ సమావేశంలో నరసాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరి ఉమా బాల ఆచంట నియోజకవర్గ ఇన్చార్జి మేడపాటి షర్మిలా రెడ్డి పోడూరు ఎంపీపీ సుమంగళి మండల పార్టీ కన్వీనర్ పిల్లి నాగన్న ఆచంట మండల కన్వీనర్ జక్కంశెట్టి శ్రీరాములు గుబ్బల వీర బ్రహ్మం పోతుముడి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# చీరాలలో 24న జాబ్ మేళా

**20 ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగావకాశాలు నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్**

**బాపట్ల సెప్టెంబరు 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 24న చీరాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో జాబ్ మేళాకు సంబంధించిన గోడపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. చీరాల వై.ఏ. ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో జరిగే ఈ జాబ్ మేళాలో 20 మల్టీనేషనల్ కంపెనీలు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్హత, ఉద్యోగాన్ని బట్టి నెలకు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు వేతనం లభించే అవకాశముందని పేర్కొన్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, డిప్లొమా, బీటెక్, ఎంబీఏ, పీజీ విద్యార్హతలు కలిగిన 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసున్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ మేళాకు హాజరుకావచ్చని తెలిపారు. అభ్యర్థులు బయోడేటా,రెజ్యూమ్, విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్, ఆధార్ నకలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు స్థానికంగానే పలు కంపెనీలను ఒకే వేదికపై కలిసే అవకాశం లభిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు నైపుణ్యం ఏపీ పోర్టల్ (హెచ్టిటిపిఎస్, రిఫరెన్స్,యు ఆర్ ఎల్, సీఐటీ ఎ టి ఐ పోయాన్.ఇన్వాలిడ్ /0)లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7981443777, 8555901198, 9052202833 నంబర్లను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సీపీఓ షాలేము రాజు, జిల్లా నైపుణ్యాల అభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ మాధవి, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర పోలీస్ క్రీడల్లో విజయనగరం పోలీసుల సత్తా

66 పతకాలతో విశాఖ రేంజ్‌కు ఆల్‌రౌండర్ ఛాంపియన్‌షిప్‌లో కీలక భాగస్వామ్యం



**విజయనగరం సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**రాష్ట్రస్థాయి పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్, డ్యూటీ మీట్‌లలో విజయనగరం జిల్లా పోలీసులు ప్రతిభ చాటారు. ఇటీవల రాష్ట్ర పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన పోటీల్లో విశాఖపట్నం రేంజ్ తరపున పాల్గొన్న జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పలు విభాగాల్లో పతకాలు సాధించారు. జిల్లాకు చెందిన 34 మంది పోలీసులు వివిధ క్రీడాంశాల్లో పాల్గొని 35 బంగారు, 18 వెండి, 13 కాంస్య పతకాలతో మొత్తం 66 పతకాలు సాధించారు. వీరి ప్రతిభతో విశాఖపట్నం రేంజ్ రాష్ట్రస్థాయి ఆల్‌రౌండర్ ఛాంపియన్‌షిప్ సాధించడంలో కీలక పాత్ర పోషించారు.అదేవిధంగా పోలీసుల వృత్తి నైపుణ్యాన్ని పరీక్షించే డ్యూటీ మీట్‌లో జిల్లా నుంచి పాల్గొన్న ఎనిమిది మంది 4 బంగారు, 3 వెండి, ఒక కాంస్య పతకం సాధించారు. క్రీడల్లోనూ, వృత్తి నైపుణ్యంలోనూ ప్రతిభ కనబర్చిన సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్, ఐపీఎస్ సెప్టెంబరు 16న జిల్లా పోలీసు కార్యాలయంలో అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. విధి నిర్వహణతో పాటు క్రీడల్లో రాణించడం పోలీసుల్లో క్రమశిక్షణ, పట్టుదల, జట్టు స్ఫూర్తికి నిదర్శనమన్నారు. భవిష్యత్ పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ పి.కిరణ్‌కుమార్, ఏఆర్ డీఎస్పీ ఈ.కోటిరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సీఐ ఎ.వి.లీలారావు, భోగాపురం రూరల్ సీఐ ఎన్.శ్రీనివాస రావు, ఆర్ఐ ఎన్.గోపాలనాయుడు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లాస్ట్ బెంచ్ డైరీతో విద్యార్థుల్లో విలువల పై అవగాహన



**లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబరు 16 (ప్రజా జ్యోతి):**అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం నలంద నగర్‌లోని నల్లందా విద్యానికేతన్ హైస్కూల్‌లో 'లాస్ట్ బెంచ్ డైరీ' చిత్ర బృందం బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించింది. సినిమా ప్రమోషన్‌లో భాగంగా నిర్మాత రూపశ్రీ, కథ--స్క్రీన్‌ప్లే--దర్శకుడు చంద్రమౌళి, కథానాయకుడు శివరామశాస్త్రి అలియాస్ కొల్లిమి పకీరయ్య విద్యార్థులతో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మార్కులతోపాటు విలువలు, క్రమశిక్షణ, బాధ్యత, సంస్కారాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలని, సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని తెలిపారు. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్ పౌరులని పేర్కొన్నారు. 'మై స్కూల్--మై ఫ్రైడ్' భావన ఆధారంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యతలు, విద్యతో కూడిన విలువలను తెలియజేసే విధంగా 'లాస్ట్ బెంచ్ డైరీ' చిత్రాన్ని రూపొందించినట్లు చిత్ర బృందం తెలిపింది. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా రూపొందించిన ఈ సినిమాను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ రమణ, పాఠశాల కరస్పాండెంట్ బాలసుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘనంగా సన్మానం



**రామాపురం సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి**అన్నమయ్య జిల్లా రామాపురం మండలం యంపీపీ స్కూల్ బీసీ కాలనీ లో పనిచేస్తున్న శ్రీమతి మాకరాజు భారతమ్మ , శ్రీమతిపులుపుతూరి సుజాత గార్లను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గంప సుబ్బరాయుడు మరియు తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ సహదేవ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంప సుబ్బరాయుడు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకున్న వారికి పాఠశాల పట్ల మరింత బాధ్యత పెరుగుతుందని తెలిపారు.ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నిరంతర శ్రమ మరియు పట్టుదల వల్ల ఈ అవార్డు దక్కింది అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆస్పత్రి నాయక్ సార్ మాట్లాడుతూ మా పాఠశాలకు రెండు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు రావడం నాకు ఎంతో గర్వకార ణంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ దేవపట్ల నాగవేణి, యంఎల్ వెంకట్రాం రెడ్డి, ఎంఈఓ రామకృష్ణుడు,ఎంఈఓ జై చంద్ర , ఉపాధ్యాయులు రామచంద్ర సార్, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు విరివిగా పాల్గొన్నారు

## సౌండ్ సిస్టం ఆఫరేటర్స్ కు అవగాహన కార్యక్రమం



**కుక్కునూరు,ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 16 :** మండలంలోని ఢీజే సౌండ్ సిస్టమ్ యజమానులకు దాని ఆఫరేటర్స్ కు వినాయక నిమజ్జనం సందర్భంగా అలాగే రాబోవు మరేదైనా కార్యక్రమాల లో వినియోగించే సందర్భంలో సౌండ్ పొల్యూషన్ గురించి కుక్కునూరు ఎస్సై రాజారెడ్డి అవగాహన కల్పించారు.శబ్ద పరిమితికి మించి గానీ,పాఠశాల, హాస్పిటల్, న్యాయస్థానాల ప్రదేశాల్లో జీరో సౌండ్ వినియోగించాలని, ముఖ్యంగా రాత్రి పది నుంచి ఉదయం ఆరు గంటల వరకు జీరో సౌండ్ నిబంధనలు పాటించాలని,నిబంధనలు అతిక్రమించిన సౌండ్ సిస్టం యాజమాన్యం పై,ఆఫరేటర్స్ పై చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజారెడ్డి హెచ్చరించారు.

# ఇసుక లారీల రాకపోకలతో రోడ్ల ధ్వంసం.. ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

కన్నాయిగూడెంలో రోడ్డెక్కిన ఎన్డీయే కూటమి నాయకులు రహదారిపై బైఠాయించి ఇసుక లారీలను అడ్డుకున్న వైనం

శాశ్వత పరిష్కారంగా రూ.3.48 కోట్లు మంజూరు: ఐటీడీఏ పీవో వారం రోజుల్లో పనులు ప్రారంభం

సొంత ఖర్చుతో గోతులు పూడ్చిన మువ్వా శ్రీనివాస్





**ఎటపాక, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):**తెలంగాణ నుంచి పరిమితికి మించిన లోడుతో రాకపోకలు సాగిస్తున్న ఇసుక లారీల వల్ల కన్నాయిగూడెం--ఎటపాక పరిధిలోని ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి పూర్తిగా ఛిద్రమైందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్డీయే కూటమి నేతలు బుధవారం కన్నాయిగూడెంలో రోడ్డెక్కారు. పెద్దపెద్ద గోతులతో అధ్వానంగా మారిన రహదారిపై నిరంతరం ప్రమాదాలు జరుగుతూ ప్రయాణికుల ప్రాణాలకు ముప్పుగా మారిందని మండిపడ్డారు. ప్రజల భద్రతే లక్ష్యంగా రోడ్డుపైనే బైఠాయించి భారీగా దూసుకుపోతున్న ఇసుక లారీలను అడ్డుకోవడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

### ప్రజా సమస్యలపై రాజీపడేది లేదు: కూటమి నేతలు

ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ.. మితిమీరిన బరువుతో వచ్చే లారీల రాకపోకలతో రోడ్డు తీవ్రంగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం, భద్రత తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేంతవరకు రాజీపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ప్రజలకు అవస్థలు కలిగిస్తున్న ఈ రహదారి దుస్థితిని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.



### రూ.3.48 కోట్లతో నూతన రహదారి: ఐటీడీఏ పీవో శుభం నోక్వాల్

కూటమి నేతల ఆందోళనపై స్పందించిన ఐటీడీఏ పీవో శుభం నోక్వాల్, ఈ రహదారి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే రూ.3.48 కోట్లను మంజూరు చేసిందని వెల్లడించారు. టెండర్ ప్రక్రియ పూర్తిచేసి మరో వారం రోజుల్లోనే రహదారి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.

### సొంత నిధులతో మరమ్మతులు చేపట్టిన మువ్వా శ్రీనివాస్



మరోవైపు ఎటపాక పరిధిలో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలగకుండా టీడీపీ రాష్ట్ర నాయకుడు మువ్వా శ్రీనివాస్ చొరవ తీసుకున్నారు. తన సొంత ఖర్చులతో రహదారిపై ఉన్న ప్రమాదకర గోతులను తాత్కాలికంగా పూడ్చివేయించారు. నాయకుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గోతులను పూడ్పించడంపై స్థానిక ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్, బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు మూడే సతీష్ నాయక్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో మురళీకృష్ణంరాజు పర్యటన

--గణపతి ఉత్సవాల్లో పాల్గొని అన్నదానానికి రూ. 5 వేలు విరాళం

--అకాల మరణం చెందిన లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన ముదునూరి

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు బుధవారం పర్యటించారు. వినాయక చవితి సందర్భంగా పాత ప్రతిభ వీధిలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల ఉత్సవాలకు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి రూ.5 వేల విరాళాన్ని అందజేశారు.అనంతరం ఇటీవల అకాల మరణం చెందిన దాడి బుల్లబ్బాయి భార్య లక్ష్మి కుటుంబాన్ని మురళీకృష్ణంరాజు పరామర్శించారు.ఆమె కుమారులు సత్తిబాబు శ్రీను గోవింద్, నాగు, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. లక్ష్మి పవిత్ర ఆత్మకు



శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమాల్లో ముదునూరి సీతారామరాజు కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, కేసారపు శ్రీను, నల్ల వెంకటేష్, జువ్వల వెంకటేష్,రాయి సర్వారాయుడు,రాయి సురేష్, దెందుకూరి సత్యనారాయణరాజు, అరి ప్రసాద్,కమిటీ సభ్యులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుజాతకు ఘన సన్మానం



**రామాపురం సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం బీసీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు పులుపుతూరి సుజాత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణుడు, జయచంద్ర, ప్రధానోపాధ్యాయులు ఆస్పత్రి నాయక్ సుజాతను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈఓ రామకృష్ణుడు మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం సుజాత కృషికి దక్కిన గుర్తింపు అని అన్నారు. ఈ అవార్డుతో పాఠశాల, విద్యార్థుల పట్ల బాధ్యత మరింత పెరుగుతుందని తెలిపారు.మరో ఎంఈఓ జయచంద్ర మాట్లాడుతూ సుజాత నిరంతర శ్రమ, పట్టుదల, విద్యార్థుల పట్ల అంకితభావంతో పనిచేయడం వల్లే ఈ అవార్డు దక్కిందని పేర్కొన్నారు.ప్రధానోపాధ్యాయులు ఆస్పత్రి నాయక్ మాట్లాడుతూ తమ పాఠశాలకు జిల్లా స్థాయిలో గుర్తింపు రావడం ఎంతో గర్వకారణమన్నారు.అవార్డు గ్రహీత పులుపుతూరి సుజాత మాట్లాడుతూ తన సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేసినందుకు విద్యాశాఖ అధికారులకు, సహచర ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును మరింత బాధ్యతగా భావించి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి అందరి సహకారం అవసరమని అన్నారు.టి.ఎన్.యు.ఎస్ నాయకులు రామచంద్ర మాట్లాడుతూ 2027 విద్యా సంవత్సరంలో ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రుల కమిటీ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.టి.యు నాయకులు గోపి, మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎటపాకలో నేడు టీడీపీ విస్తృతస్థాయి సమావేశం




### హాజరుకానున్న ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్,ఎమ్మెల్యే శిరీష భాస్కర్

**ఎటపాక, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలో తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం నేడు (గురువారం) ఘనంగా జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్య తెలిపారు. స్థానిక డా. జమాల్ ఖాన్ ఆయుర్వేద వైద్య క్యాంపు స్థలం వద్ద ఈరోజు ఉదయం 10 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మరియు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. వీరితో పాటు రంపచోడవరం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కోట్ని బాలాజీ, స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కూడుపూడి సత్తిబాబు ఈ సమావేశంలో పాల్గొని శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు.

### పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపు

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ అత్యంత కీలక సమావేశానికి ఎటపాక మండల టీడీపీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవులు పొందిన వారు, యూనిట్ ఇన్చార్జులు, కో-క్లస్టర్ ఇన్చార్జులు, ఐటీడీపీ ప్రతినిధులు, గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, బూత్ కన్వీనర్లు, అనుబంధ కమిటీల సభ్యులు, కార్యకర్తలు మరియు మహిళా నాయకులు ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండలాధ్యక్షులు బొల్లా పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి కణితి మధు, మండల క్లస్టర్ ఇంచార్జ్ వల్లభనేని చందు విజ్ఞప్తి చేశారు.

# దౌలతాపురంలో ఘనంగా శ్రీ లక్ష్మీ సమేత గణపతి పూజలు

**దౌలతాపురం:** గ్రామంలో శ్రీ లక్ష్మీ సమేత గణపతి ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను దౌలతాపురం యువత ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి, వివిధ రకాల పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం రామాలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ పూజారి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. దక్షిణ భారతదేశంలో శ్రీ లక్ష్మీ సమేత గణేశుడు దౌలతాపురం దేవాలయంలో ప్రతిష్ఠించబడటం గ్రామ ప్రజలకు ఎంతో అదృష్టకరమైన విషయమని తెలిపారు. శ్రీ లక్ష్మీ సమేత గణపతి ఎంతో మహిమగల స్వామివారని, భక్తులు స్వామి వారిని భక్తిశ్రద్ధలతో కొలిచి పూజలు నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక ప్రశాంతతను పొందవచ్చని పేర్కొన్నారు. గ్రామంలో ఆలయ పూజా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా భక్తుల్లో భక్తిభావం మరింత పెంపొందుతుందని పూజారి అన్నారు. గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో ఆలయ కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. అనంతరం రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వినాయకునికి పూజలు చేశారు. పూజా కార్యక్రమాల్లో గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతంగా



నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమానికి దౌలతాపురం గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై శ్రీ లక్ష్మీ సమేత గణపతి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరిగింది. ఆలయ పరిసరాలు భక్తులతో కళకళలాడాయి. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై విజిలెన్స్ మరియు పోలీస్ ఉక్కుపాదం

**కృష్ణవరం టోల్‌గేట్ వద్ద 96 క్వింటాళ్ల బియ్యం పట్టివేత**
**రెండు వాహనాలు సీజ్.. రూ.18.90 లక్షల విలువ**
**సమన్వయంతో తనిఖీలు.. 6ఏ కేసు నమోదు**

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పోలీస్,విజిలెన్స్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టారు.కృష్ణవరం టోల్‌గేట్ వద్ద సోమవారం ఉదయం నిర్వహించిన తనిఖీల్లో రెండు వాహనాల్లో తరలిస్తున్న 96 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు.అశోక్ లేలాండ్ బడా దోస్త్,బొలెరో వాహనాలను సీజ్ చేసి కిర్లంపూడి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ ఘటనపై 6ఏ కేసు నమోదు చేసి తదుపరి చర్యలకు సివిల్ సప్లైస్ అధికారులకు సరుకును అప్పగించేందుకు చర్యలు చేపట్టారు



**రూ.18.90 లక్షల విలువైన బియ్యం, వాహనాలు సీజ్**

రాజమండ్రి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సోమవారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో కృష్ణవరం టోల్‌గేట్ వద్ద తనిఖీలు నిర్వహించింది.ఈ సందర్భంగా అడ్డతీగల నుంచి జగ్గంపేటకు, ఎర్రవరం నుంచి జగ్గంపేట పరిధిలోని పౌల్ట్రీ ఫార్మ్‌లు,ఫిష్‌ఫార్మ్‌లు,బ్రిక్ వర్కర్లకు బియ్యాన్ని తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.పట్టుబడిన బియ్యం విలువ రూ.4.60 లక్షలు, వాహనాల విలువ రూ.14.30 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.మొత్తం రూ.18.90 లక్షల విలువైన బియ్యం,వాహనాలు సీజ్ చేసినట్లు వెల్లడించారు.

**కేసు నమోదు.. తదుపరి చర్యలకు రంగం సిద్ధం**

అక్రమ రవాణాకు సంబంధించి 6ఏ కేసు నమోదు చేసిన అధికారులు, పట్టుబడిన బియ్యాన్ని సివిల్ సప్లైస్ అధికారులకు అప్పగించే ప్రక్రియ చేపట్టారు.రేషన్ బియ్యం అక్రమ రవాణా వెనుక ఉన్న మూలాలను గుర్తించడం,సరుకు ఎక్కడి నుంచి సేకరించారు,ఎవరికి తరలిస్తున్నారు అనే అంశాలపై విచారణకు అవకాశం ఉంది.గతంలో ఇలాంటి కేసుల్లో పట్టుబడిన వాహనాలు తిరిగి అక్రమ రవాణాకు వినియోగించబడుతున్నాయా? అనే అంశంపై కూడా సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**సమన్వయంతో తనిఖీలు**

రాజమండ్రి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ అవినాష్, కిర్లంపూడి ఎస్సై జి సతీష్‌కుమార్, ఏవో శ్రీరామ్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కళాజ్యోతి,ఎంఎస్‌వో నాగబాబు వీఆర్‌వో అచ్యుతరావు,వీర్రాజుతో పాటు తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు.పోలీస్,విజిలెన్స్ అధికారులు సమన్వయంతో నిర్వహించిన ఈ దాడుల్లో భారీగా రేషన్ బియ్యం పట్టుబడటంతో అక్రమ రవాణాపై అధికారులు చేపడుతున్న చర్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# రాజకీయ పార్టీ నేతలతో సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ జవహర్ బాబు





**దువ్వూరు,సెప్టెంబర్ 16 ( ప్రజా జ్యోతి )** మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాదేశిక నియోజకవర్గాల (ఎంపీటిసి ) డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాపై అభ్యంతరాలు / సూచనల స్వీకరణ కొరకు మండలంలోని ప్రధాన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం ఎంపిడిఓ జవహర్ బాబు నిర్వహించారు.ఈ కార్యక్రమం ఎంపీడీఓ అధ్యక్షతన రాజకీయ పార్టీల ప్రతినిధులతో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం దువ్వూరు మండల పరిధిలోని ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి ప్రచురించిన ముసాయిదా (డ్రాఫ్ట్ ) పోలింగ్ కేంద్రాల జాబితాను మండలంలోని అన్ని ఎంపీటీసీ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల వివరాలు, మార్పులు మరియు భౌతిక సౌకర్యాల వివరాలను పార్టీల ప్రతినిధులకు చదివి వినిపించారు.జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో మాకు తెలిపితే క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ హరిక్రిష్ణ, వివిధ పార్టీ రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## మన శ్రీరామగిరి గ్రామంలో!.. ధోమతెరలు పంపిణీ!..

**డాక్టర్ నిరంజన్ కుమార్!..**



**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** పై అధికారులు ఆదేశాల మేరకు జీగిగుప్ప పి.హెచ్.సి, పరిధిలోని శ్రీరామగిరి గ్రామంలో ధోమతెరలు పంపిణీ చేశామని డాక్టర్ నిరంజన్ కుమార్, చెప్పారు. బుధవారంజీడిగుప్ప వైద్య అధికారి డాక్టర్ నిరంజన్ కుమార్, ఆధ్వర్యంలో వర రామచంద్రాపురం, మండలం రాజుపేట సచివాలయం పరిధిలోని శ్రీ రామగిరి,గ్రామంలో దోమ తెరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించామని సూచించారు.ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో మొదటి విడత దోమ తెరలు పంపిణీ కార్యక్రమం పూర్తయింది. ఇప్పుడురెండో విడతలో భాగంగా శ్రీరామగిరి, గ్రామాలలో దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగీ నివారణ చర్యలలో భాగంగా క్రిమి సంహిత దోమ తెరల పంపిణీ కార్యక్రమం జరిగిందని వివరించారు.ఈ పంపిణీ కార్యక్రమంలో స్థానిక పెద్దలు వి.ఓ దుర్గ,వి.ఓ.ఏ ఎన్ రాజేశ్వరి, గ్రామ పెద్దలు, పంచాయతీ సెక్రటరీ రవిరాజు,హెల్త్ ఆడిస్టెంట్ పాయం రామారావు, ఏ.ఎన్. ఎం,అనిత, ఆశ వర్కర్ రావణమ్మ, అంగన్వాడీ, గ్రామ ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చౌళూరు మధుమతి రెడ్డి



**హిందూపురం:ప్రజా జ్యోతి న్యూస్: సెప్టెంబర్ 16:** హిందూ పురం మండలం చౌళూరు గ్రామంలోని శ్రీ ఆంజనేయ వినాయక సేవా సమితి ఆహ్వానం మేరకు వైఎస్ఆర్సిపి నాయకురాలు  రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ నంజప్ప లోకేష్ రెడ్డి బంధార్లపల్లి గంగాధరప్ప  పైగేరి నాగరాజు బొమ్మన్న శివ వాసు తదితరులతో పాటు గ్రామ మహిళలు కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వరి సాగుపై ఆచితూచి నిర్ణయం తీసుకోవాలి

**ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ**



**బాపట్ల సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు వరి సాగుపై ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సూచించారు. బుధవారం బాపట్ల టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున ముందుగానే పంటలు వేయవద్దని రైతులకు సూచించామని తెలిపారు. ఇప్పటికే పంటలు వేసి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇటీవల కురిసిన వర్షాలతో కొందరు రైతులు తిరిగి వరి నాట్లు వేస్తున్నారని, ముందు ముందు నీటి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు.పంట వేసి నష్టపోయిన రైతులను కూడా ఆదుకుంటామని, పంటను పశుగ్రాసంగా పరిగణించి ప్రభుత్వం తరఫున కొంత పరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని నరేంద్ర వర్మ తెలిపారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ముందుచూపుతో ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. 2027లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి, ప్రస్తుతం సాగునీరు అందని ప్రతి ఎకరాకు నీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.వచ్చే ఏడాది నుంచి మరింత విస్తీర్ణానికి సాగునీరు అందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, రైతులు ప్రభుత్వ చర్యలను గమనించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను అధిగమించి రైతులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.

## ఐదేళ్ల సేవలకు సన్మానం.. ఎంపీపీ పర్వత రాజబాబుకి అధికారులు, పాలకవర్గ సభ్యుల అభినందన



**శంఖవరం: సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి న్యూస్)** మృదుస్వభావంతో, అందరితో ఆప్యాయంగా మెలుగుతూ, ఎవరికీ కీడు తలపెట్టకుండా అజాతశత్రువుగా పేరుపొందిన శంఖవరం మండల పరిషత్ అధ్యక్షుడు పర్వత రాజబాబుకి ఐదేళ్ల సేవలకు గాను అధికారులు, పాలకవర్గ సభ్యులు ఘనంగా అభినందనలు తెలిపారు.శంఖవరం గ్రామ సచివాలయం-1లో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం, ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో రాజబాబు సేవలను పలువురు గుర్తుచేశారు.సమావేశం ప్రారంభానికి ముందు ఇటీవల మృతి చెందిన ఎంపీటీసీ సభ్యుడు నడిగట్ల నానాజీకి మూడు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ పర్వత రాజబాబు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పూర్తయిన పనులు, రాబోయే రోజుల్లో చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను పాలకవర్గానికి వివరించారు.మండల పరిషత్ పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగియడంతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పర్వత రాజబాబును పాలకవర్గ సభ్యులు, అధికారులు పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటో అందజేశారు. అనంతరం పదవీకాలం పూర్తి చేసుకున్న ప్రతి పాలకవర్గ సభ్యుడిని అధికారులు, ఎంపీపీ చేతుల మీదుగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీపీ పర్వత రాజబాబు మాట్లాడుతూ, గత ఐదేళ్ల కాలంలో శంఖవరం మండల అభివృద్ధికి తన వంతు కృషి చేశానని, మౌలిక సదుపాయాల కల్పనలో పాలకవర్గ సభ్యులతో కలిసి పనిచేశానని తెలిపారు. తనకు సహకరించిన అధికారులు, సిబ్బంది, పాలకవర్గ సభ్యులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.మండల ఉపాధ్యక్షుడు దారా వెంకటరమణ మాట్లాడుతూ పర్వత రాజబాబు ఎంతో సౌమ్యుడు, మృదుస్వభావి అని, రాజకీయ, వ్యక్తిగత విభేదాలకు అతీతంగా అందరినీ కలుపుకుని వెళ్లే తత్వం ఆయనదని, ఎవరితోనూ శత్రుత్వం పెట్టుకోకుండా అజాతశత్రువుగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యు. నాగేంద్ర, తహసీల్దార్ సూరిబాబు, మండల ఉపాధ్యక్షులు ఈగల చిన్నఅమ్ములు, దారా వెంకటరమణ, పాలకవర్గ సభ్యులు దడాల సతీష్, జీలకర్ర విష్ణు, చొప్పా దేవి, చల్లా సత్యప్రసాద్, పిర్ల నాగేశ్వరావు, డిప్యూటీ ఎంపీడీవోలు నాగలక్ష్మి, వెంకాయమ్మ, ఏఓ పుష్పమి కీర్తి, ఎంఈఓ ఎస్.వి.వి. రమణ, వ్యవసాయాధికారి పి. గాంధీ, ఐసీడీఎస్ సిడిపిఓ పర్వత వెంకటలక్ష్మి, సూపర్వైజర్ బి.వి. రజని, వైద్యాధికారి ఎస్.ఎస్. రాజీవ్ కుమార్, ఐకేపీ ఏపీఎం వి. శ్రీనివాస్, ఏపీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సమతుల్య పోషణే సంపూర్ణ ఆరోగ్యానికి పునాది: పి.దొంతమూరులో పోషకాహార అవగాహన సదస్సు



**పిఠాపురం (ప్రజా జ్యోతి)** సమతుల్య పోషణే సంపూర్ణ ఆరోగ్యానికి పునాది అనే సందేశంతో పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని పి.దొంతమూరు గ్రామంలో తల్లులు, గర్భిణీలు, బాలింతలు మరియు గ్రామ ప్రజలకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారం గురించి వివరించారు. పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై మహిళలకు అవగాహన కల్పించారు. కుటుంబ ఆరోగ్యానికి పోషకాహారం ఎంత ముఖ్యమో స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పి.దొంతమూరు గ్రామ జనసేన పార్టీ ఇన్‌చార్జి కర్రి హరిబాబు, కూటమి ప్రభుత్వ నాయకులు, జనసైనికులు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. "సమతుల్య పోషణ ఆరోగ్యకరమైన కుటుంబం ఆరోగ్యకరమైన సమాజం" అనే లక్ష్యంతో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు.

## గొల్లప్రోలులో నేటి నుండి 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాలు

**మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి పిలుపు**



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గొల్లప్రోలు మున్సిపాలిటీ పరిధిలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి ఒక ప్రకటనలో తెలిపారు. "స్వచ్ఛ భారత్ – వికసిత్ భారత్" అనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ నెల రోజుల పాటు పట్టణంలో పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కమిషనర్ వివరించారు. వాటిలో ముఖ్యంగా:పరిశుభ్రత లక్ష్య యూనిట్ల ఏర్పాటు,స్వచ్ఛ పాఠశాల – స్వచ్ఛత కోసం యువతస ఫాయి మిత్ర భద్రత , శిబిరంస్వచ్ఛత కోసం జన్ బాగిధారిస్వచ్ఛత హీ సమృద్ధిపట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పట్టణ ప్రజలందరూ పాల్గొని తమ వంతు సహకారాన్ని అందించాలని మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి ఈ సందర్భంగా కోరారు.

## పోలవరంప్రాజెక్టుకోసం సర్వంత్యాగం చేసిన నిర్వాసితుల పక్షాన పోరాడుతాం!..

**ధర్నా అనంతరం అధికారులకు వినతి!..**

**సి.పి.ఎం, పార్టీ నాయకులు!..**





**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** వరరామచంద్రాపురం, మండలం రామవరం గ్రామంలోని104 కుటుంబాలను ముంపులో చేర్చి,హౌస్ స్ట్రక్చర్ వాల్యువేషన్ డబ్బులు చెల్లించాలని, శ్రీరామగిరి, గ్రామ పంచాయతీలో సాగులో ఉన్న 62 ఎకరాల అసైన్మెంట్ భూములను సర్వేచేసి నష్ట పరిహారం చెల్లించాలని, ఆర్"అండ్" ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, లేదర్ సర్వే లో కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతున్నట్లు చూయించలేదని మరలా రీ సర్వే చేసి గుర్తించాలని, కోరారు. మండలంలోని పోలవరం, ప్రాజెక్టు, నిర్వాసితులు సాగు చేస్తున్న అన్నిరకాల సాగు భూములకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారంకొరకు ఐ.టీ.డీ.ఏ, ముందు ధర్నాచేసి ఆర్ అండ్ ఆర్ కమిషనర్ కి, అడ్మిని స్ట్రేటర్ అభిషేక్ కి,స్థానిక ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్, కివినతి పత్రం ఇవ్వడం జరిగింది. రామవరంలోని 104 కుటుంబాల సమస్య పరిష్కారం చేస్తామని, గిరిజనులు సాగు చేస్తున్న అసైన్మెంట్,డిపారం,ఆర్.వో.ఎఫ్.ఆర్, పట్టా భూములకు పూర్తిస్థాయి నష్ట పరిహారం ఇస్తామని, మరల రీసర్వే చేస్తామని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిస్థాయిలో ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల ఎం.పీ.పీ కారం లక్ష్మి, నాయకులు కారం సుందరయ్య, పులి బొజ్జి,సీసం సురేష్, పులి కన్నయ్య,రామవరం గ్రామ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా, రాకుండాజాగ్రత్తలు తీసుకుంటాం!..







**గ్రామస్తులు సహకరించాలి!..**

**రేఖపల్లి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్!..**

**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రేఖపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, పిలుపునిచ్చారు. బుధవారం, వరరామచంద్రాపురం, మండలం రేఖపల్లి, ఆరోగ్య కేంద్రం పరిధిలోని, కలెక్టర్, పోలవరం జిల్లా చింతూరు ఐ.టీ.డీ.ఏ ప్రాజెక్టు అధికారి, ఆదేశాలమేరకు మలేరియా అధికారి,డిప్యూటీ డి.ఎం.హెచ్. వో రేఖపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలు పర్,సమక్షంలో బుధవారం, పెద్దమటపల్లి, గ్రామంలో మాజీ సర్పంచ్ లక్ష్మి, చేతులమీదుగా దోమ తెరలు పంపిణీ చేయడం జరిగిందని, ఈ సందర్భంగా డాక్టర్ నీలుఫర్, మాట్లాడుతూ దోమ తెరలు, ఎలా వాడాలో గ్రామస్తులకి డెమోద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. అక్కడగ్రామస్తులకు దోమతెర వాడకం గురించిచెప్పిపరిసరాల పరిశుభ్రతగురించి దోమలవలన వచ్చే సీజనల్ వ్యాధులను ఏలా ఎదుర్కోవాలో వివరించామన్నారు. నీరునిల్వ ఉండే పాత్రలను బోర్లించమని, మూతలు పెట్టండని, ఫ్రిజ్ లుకులార్లు, కొబ్బరి బొండాలు, వంటి వాటిలో నీరునిల్వ లేకుండా చూడాలని సూచించారు. పంచాయతీ వారిచే ఏ.ఎల్.ఓ, ఫోగ్గింగ్ వంటి ఆక్టివిటీస్ చేయించాలని చెప్పారు. మలేరియా, డెంగ్యూ, చికెన్గున్య, రాకుండ చూడవచ్చునని తెలిపారు. మలేరియా రహిత సమాజంగా మారేందుకు గ్రామస్తులు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పెద్ద మట్టిపల్లి, గ్రామంలో అంగన్వాడి సెంటర్స్, ఎం.పీ.పీ పాఠశాలను, విజిట్ చేసి వారి యొక్క స్టాక్ ను పిల్లల ఆరోగ్య సమస్యలను, మిడ్డి మిల్స్ ను వెరి ఫై చేయటం జరిగిందని, ఆరోగ్య సూత్రాలు హ్యాండ్ వాష్, పిల్లలుకు చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ యూనిట్ ఆఫీసర్, సమ్మయ్య, వి.వో,లీడర్స్ జ్యోతి, వి.హెచ్.ఎస్ కమిటీ సభ్యులు వీరస్వామి, ఏ.ఎన్.ఎం,లు మహేశ్వరి, చంద్రమ్మ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశలు కన్నమ్మ, లావణ్య, సుబ్బలక్ష్మి గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై సమావేశం





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పొందూరు మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ ,జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేయబోతున్న పోలింగ్ కేంద్రాల విషయం పై అన్ని పార్టీ నాయకులతో ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు సంబంధించి విషయాలపై చర్చించారు. ఈ మేరకు పొందూరు మండలానికి సంబంధించి మొత్తం 80 పోలింగ్ కేంద్రాలు కేటాయించినట్లు ఎంపిడిఓ వాసుదేవ రావు పేర్కొన్నారు. ఎటువంటి అభ్యంతరాలు ఉన్న వ్యక్తం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల లిస్టును పరిశీలించిన అన్ని పార్టీ నాయకులు ఏకగ్రీవంగా సమ్మతించి ఎటువంటి అభ్యంతరాలు లేవని స్పష్టం చేశారు. రాబోయే ఎంపీటీసీ ,జెడ్పీటీసీ ఎన్నికలకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని ఎంపిడిఓ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ దుంపల అప్పన్న ,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,జిలా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వర రావు,బిజెపి మండల అధ్యక్షులు లోలుగు సింహాచలం ,వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి కొంచాడ చిన్నం నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిల్లి రాజమోహన్ ,జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ రాజేష్ జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ డిప్యూటీ ఎంపిడిఓ దుంపల అప్పన్న ఏ.ఓ మధుసూదన రావు ,తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వినాయకుడు లడ్డు వేలం పాట లో ఒక లక్ష మూడు వేల రూపాయలు కలచట్ల గ్రామంలో కొనుగోలు చేశారు



**ప్రజాజ్యోతి – ప్యాపిలి** గత మూడు రోజులుగా కొలువుదీర్చిన వినాయకులకు ఆయా కమిటీలు బైబై చెప్పి బుధవారం నిమజ్జనం చేయడంతో గణపయ్యలు గంగమ్మ ఒడికి చేరారు.కలచట్లగ్రామం లో వినాయక చవితి సందర్భంగా స్వామివారి లడ్డు ఒక లక్ష మూడు వేలకు దక్కించుకున్న తలారి పెద్ద వెంకటేష్ గత సంవత్సరం వేలంపాటలో లడ్డు దక్కించుకోవడం జరుగుతుందని వెంకటేష్ పత్రిక ముఖంగా తెలియజేశారు. బుధవారం రోజు ప్రతి గ్రామంలో వినాయకుని నిమజ్జనం చేయడం జరిగినది. ఎర్రగుంట్లపల్లి, గుడిపాడు, పోదొడ్డి, చిన్నపూజర్ల, వెంగనాంపల్లి, ఏనుగుమర్రి, మెట్టుపల్లి, ఎన్ రంగాపురం, ఎస్ రంగాపురం, జలదుర్గంగ్రామాలలో 150 దాకా విగ్రహాలను ఆయా కమిటీల సభ్యులు ట్రాక్టర్లలో గణపయ్యలను ఉంచి ఊరేగించారు. ఈ సందర్భంగా యువకులు రంగులు పూసుకుని, ఊరేగింపులో చిందులు వేసి సంబరాలు జరుపుకున్నారు. నిమజ్జమనం సందర్భంగా డప్పులు, వాయిద్యాలుతో మారుమోగింది. వివిధ ఆకృతుల్లో కొలువుదీరి నిమజ్జనానికి వెళుతున్న విగ్రహాలను గ్రామ ప్రజలు వీనులవిందుగా తిలకించారు. ఈ నిమజ్జనోత్సవం రాత్రి 9:00 గంటల వరకు జరిగింది. ఈ సారి కొన్ని చెరువులలో నీళ్ళు లేకపోవడంతో వెంగళంపల్లి చెరువుకి తరలించి గణపయ్యలను నిమజ్జనం చేశారు. ఈ శోభాయాత్రలో ఎటు వంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పట్టణ సీఐ వెంకటరామిరెడ్డి, ఎస్ ఐ నాగార్జున ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టంగా బందోబస్తు నిర్వహించారు.

# ప్రతి ఇంటా 'ఆశీర్వాద దీపం' వెలిగిద్దాం: బీరం సుబ్బారెడ్డి



**కడప సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి** సబ్ కా సాత్ -- సబ్ కా వికాస్ -- సబ్ కా విశ్వాస్ లక్ష్యంగా దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవకు కృతజ్ఞతగా, దేశవ్యాప్తంగా సేవా సంకల్ప అభియాన్ నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీరం సుబ్బారెడ్డి తెలిపారు.2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలనే సమిష్టి సంకల్పానికి ప్రతీకగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17న సాయంత్రం 7 గంటలకు ప్రతి ఇంటా ఒక దీపం వెలిగించి 'ఆశీర్వాద దీపం' కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.దేశ సేవకు, ప్రజా సంక్షేమానికి అంకితమై పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని, ఆయన మరింతకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఈ ఆశీర్వాద దీపం ద్వారా ప్రతి ఒక్కరూ ప్రార్థించాలని బీరం సుబ్బారెడ్డి కోరారు.

## పొందూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ గా నేడు చిగిలపల్లి పద్మావతి ప్రమాణస్వీకారం

- పార్టీ కేడర్ ,రైతులు హాజరు కావాలి
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ పిలుపు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మెన్ గా మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణంలో నేడు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ సతీమణి చిగిలపల్లి పద్మావతి ప్రమాణ స్వీకార కార్యక్రమం నేడు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ తో పాటు కమిటీ డైరెక్టర్లు ఈ కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి మండల పార్టీ నాయకులు , కార్యకర్తలు మండల రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఉత్సాహంగా గోరింట గ్రామంలో లడ్డూ వేలం పాట





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం గోరింట గ్రామంలో శ్రీరంగ వీధిలో గణేష్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతీ ఏటా వినాయక చవితి నవరాత్రులను గణేష్ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా ఈ ఏడాది బుధవారం నాడు లడ్డూ వేలం పాట నిర్వహించారు. గ్రామ పెద్దలు ,యువకులు లడ్డూను సొంతం చేసుకునేందుకు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ వేలం పాటలో పైడి బాలకృష్ణ లడ్డూ పాట పాడి స్వామివారి ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ముందుగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించగా యువకులు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉట్టి కొట్టిన వారికి చింతాడ మోహన్ రావు నగదు బహుమతి అందజేశారు.

## ఈ నెల 18న మండల పరిషత్ ఐ సర్వసభ్య సమావేశం

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే కూన రవికుమార్
- ప్రతీ ఒక్కరూ హాజరు కావాలి
- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో ఈ నెల 18 వ తేదీ శుక్రవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి అధ్యక్షతన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు. ఈ నెల 23 వ తేదీతో ఎంపీటీసీలు జెడ్పీటీసీలు పదవీకాలం ముగియనున్నదని, రాబోయే ఎన్నికల వరకు ఇదే చివరి సమావేశం అని తెలిపారు. కావునా అన్ని శాఖలకు చెందిన అధికారులు ,ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఓజోన్ పరిరక్షణ అందరి బాధ్యత

**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**సీతాపురంలో అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం**



**ఎటపాక, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** ఓజోన్ పొరను పరిరక్షించడం భూమిపై నివసిస్తున్న ప్రతి ఒక్కరి బాధ్యతని, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని వి.ఆర్.పురం ఎంఈఓ, సీతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబురావు అన్నారు. ఎటపాక మండలం సీతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ఓజోన్ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బాబురావు, సైన్స్ ఉపాధ్యాయిని సునీత మాట్లాడుతూ మనిషి విలాసవంతమైన జీవన విధానం, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఓజోన్ పొర ప్రాధాన్యత, దాని పరిరక్షణపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రవి, వెంకటేష్, శాంతికుమారి, సలోమి కుమారి, లక్ష్మణ్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా రైతులను ఆదుకోండి



**సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** అనంతపురం జిల్లా కేంద్రంలో ఉన్న రైతన్న ఆదుకోవాలని రైతన్నలు వేడుకుంటున్నారు అప్పులు చేసి వేరుశనగ కంది వంటి పంటలను సాగు చేశామన్నారు. అలాగే తీవ్ర వర్షాభావంతో పంటలు పూర్తిగా ఎండిపోయాయని వాపోతున్నారు కావున వెంటనే వ్యవసాయ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి రైతాంగానికి వెంటనే నష్టపరిహారం అందేలా చూడాలని అనంతపురం జిల్లాలోని రైతన్నలు వాపోతున్నారు. కావున వెంటనే ప్రభుత్వం స్పందించి జిల్లాలోని రైతాంగాన్ని ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని వేడుకుంటున్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం, గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాలు ..



**ప్రజా జ్యోతి చెన్నూరు సెప్టెంబర్ 16** చెన్నూరు మండలంలో లోని వివిధ గ్రామాల్లో వినాయక సందర్భంగా కొలువైన గణనాథుడు మూడవ రోజైనా బుధవారం నిమజ్జనానికి తరిస్తున్నారు. గణపతి బప్పా అంటే దారి పొడవున వినాధులతో చెన్నూరు మావి మోగింది, దారి పొడవునా వాయిద్యలతో, రంగులు జల్లుకుంటూ గణపతి బొప్పా మోరియా నందు నినాదాలు చేస్తూ గణనాధుని పెన్నా తీరానికి నిమజ్జనం కొరకే తరలిస్తున్నారు, గ్రామంలో శ్రీరామ్ నగర్, రాజరాజేశ్వరి స్కూల్ నందు నిలువైన గణనాథులు, కొండపేట. రామనపల్లి, గోదిన వీధి బెస్త కాలనీ, వివిధ గ్రామాల్లో పటాకులు పేలుస్తూ గణనాధుని పూర్వపుగా నిమజ్జనానికి తరలిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాధునికి వీడ్కోలు పలుకుతున్నారు, ఎటువంటి అవాంఛనీయ సంబంధం జరగకుండా చెన్నూరు సీఐ చాంద్ భాషా ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు

# సకల విఘ్నాలు తొలిగేలా...చదువులో రాణించేలా





**విఘ్నేశ్వరునికి విద్యార్థుల పూజలు**

**సంకల్పంతో చదవాలి..ఉన్నతంగా రాణించాలి**

**శ్రీ ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ కడియాల వెంకట్ ,ప్రిన్సిపల్ కడియాల వెంకట రాజ్యలక్ష్మీ**

**ఎటపాక, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో భక్తి భావం పెంపొందేందుకు, అవగాహన కల్పిస్తున్నామని, సకల విఘ్నాలు తొలగాలని, చదువులో ఉన్నతంగా రాణించాలని శ్రీ ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ కడియాల వెంకట్, ప్రిన్సిపల్ కడియాల వెంకట రాజ్యలక్ష్మీ అన్నారు. మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మూడో రోజు బుధవారం పలు చోట్ల గణపయ్య నిమజ్జన వేడుకలు నిర్వహించారు. గన్నవరం, తోటపల్లి, నందిగామ, చోడవరం, నెల్లిపాక, గుండాల, కృష్ణవరం, గౌరీదేవిపేట, గన్నేరుకొయ్యపాడు, మురుమూరు, రాయనపేట గ్రామాల్లో మూడో రోజు విఘ్నేశ్వరునికి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ లో కరెస్పాండెంట్ వెంకట్ ప్రిన్సిపల్ వెంకట రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో విద్యార్థులు వినాయకుడికి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..విద్యా, బుద్ధులు, జ్ఞానానికికారకుడైన గణేశుడికి మరియు బుధుడికి అవినాభావ సంబంధం ఉందన్నారు. బాల్యం నుంచి గణపతిని పూజిస్తే చదువులో రాణించడం, జ్ఞాపకశక్తి పెరగడం మరియు మంచి బుద్ధి కలుగుతుందన్నారు. విద్యార్థుల్లో భక్తి భావం పెంపొందేందుకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం నిమజ్జన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సంధ్య, నాగేశ్వరరావు, కరాటే ముత్తు, శ్రీనివాసరావు, నాగేంద్రమ్మ, వరలక్ష్మి, వాసవి, వెంకటలక్ష్మి శివాదేవి, ఇమాన్ని, ఎం.శిరీష, ఎస్ శిరీష ఆస్మా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోషణ మాసోత్సవాల్లో వి.మల్లికా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం







**కూనవరం, సెప్టెంబర్ 16: ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు కూనవరం ఆధ్వర్యంలో ప్రాజెక్టు అధికారిణి వి.మల్లికా పర్యవేక్షణలో నిర్వహిస్తున్న 9వ జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా బుధవారం పంద్రాజుపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ ఎ. నయోమి రాణి మాట్లాడుతూ.. మునగాకును నిత్య ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. మునగాకులో విటమిన్లు, ఖనిజాలు, కాల్షియం, ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. మునగాకును ఆహారంలో చేర్చుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి పెంపు, ఎముకల బలోపేతం, రక్తహీనత నివారణ, జీర్ణక్రియ మెరుగుదల వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు. అంగన్వాడీ కార్యకర్త ఎం. అరుణ మునగాకుతో వివిధ రకాల పోషకాహార వంటకాలను తయారు చేసే విధానాన్ని తల్లిదండ్రులు, డ్వాక్రా మహిళలకు ప్రదర్శించి వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- పార్టీ పటిష్టతకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి
- నాగవంశం వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్,పెనమలూరు నియోజకవర్గ పరిశీలకులు ఎరుబోతు రమణారావు





**పెనమలూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ గారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ చైర్మన్, పెనమలూరు నియోజకవర్గ పరిశీలకులు ఎరుబోతు రమణారావు ఆధ్వర్యంలో తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో ప్రతి నెల మూడవ బుధవారం క్లస్టర్, బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. సూపర్ సిక్స్ హామీల అమలుతో ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ప్రతి ఇంటికీ వివరించాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. క్లస్టర్, బూత్ స్థాయిలో కార్యకర్తలు మరింత చురుగ్గా పనిచేయాలని , ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నాయకత్వంతో సమన్వయం చేసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత పటిష్టంగా తీర్చిదిద్దేందుకు ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, ఐక్యతతో పనిచేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని రమణారావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో క్లస్టర్, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి అనంతపురం జిల్లాలో సేవా కార్యక్రమాలు

-అన్నదానం, వస్త్రదానం, క్షవర సేవలు..

ప్రజల మధ్య సేవా కార్యక్రమాలు చేపట్టిన బీజేపీ శ్రేణులు



**సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు:--** ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ఆయన కార్యాలయ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్నదానం, వస్త్రదానం, క్షవర సేవలు వంటి కార్యక్రమాలను చేపట్టారు. తాడిమర్రి మండలంలో బీజేపీ మండల అధ్యక్షులు రామ్మోహన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి, శ్రీనివాసులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామస్తులకు చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయం ఆధ్వర్యంలో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకులు, ప్రజలకు భోజనం అందించారు. అలాగే ధర్మవరం పట్టణంలోని అన్న క్యాంటీన్-1, అన్న క్యాంటీన్-2 వద్ద కూడా అన్నదాన కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు భోజనం అందించారు. ధర్మవరం పట్టణంలో బీజేపీ కార్యకర్త కడియాల నారాయణస్వామి ఆధ్వర్యంలో కూడా సేవా కార్యక్రమాలు చేపట్టారు. కొత్తపేటలోని శ్రీ శిరిడీ సాయిబాబా మందిర ప్రాంగణంలో సుమారు 100 మందికి ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. అదేవిధంగా అనాథలు, వృద్ధులకు ఉచితంగా క్షవర సేవలు నిర్వహించారు. కటింగ్, షేవింగ్ వంటి సేవలను ఉచితంగా అందించి వారి పట్ల మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సమాజంలోని వివిధ వర్గాలకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# రాబోవు ఎన్నికలే లక్ష్యంగా!.. సూచనలు, సలహాలు!..





## 7 ఎం.పి.టి.సి స్థానాలకు 24 పోలింగ్ కేంద్రాలు!..

## ఎం.పి.డి.వో, స్పెషల్ ఆఫీసర్ పి ఇమ్మానియల్ !..

**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ, ఎం.పి.టి.సి,జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ, జడ్పీ.టి.సి,లకు రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ నిమిత్తం, వర రామచంద్రా పురం, మండలానికి సంబంధించిన, డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను, ప్రచురించడం జరిగినది. మన మండలంలో 7 ఎం.పి.టి.సి, స్థానాలకుగాను 24 పోలింగ్ కేంద్రాలను, ముసాయిదాగా గుర్తించడం జరిగినది. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల ప్రకారం ఈ జాబితాను ప్రజలందరికీ అందు బాటులో ఉండేలా, మండల ప్రజాపరిషత్, కార్యాలయంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలల్లో ప్రచురించడం జరిగినది. దీనిపై అభ్యంతరాలు, సూచనలను తెలుసుకోవడం కొరకు, బుధవారం, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, వరరామచంద్రాపురం, నందు అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రతినిధులు, మీడియా, పత్రికల, మిత్రులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది .ఈ సమావేశంలో అందరి సూచనలు, అభ్యం తరాలు స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, స్పెషల్ ఆఫీసర్ పి. ఇమ్మానియేల్, అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ఎం.పీ.పీ కారం లక్ష్మి, తెలుగుదేశం పార్టీ, మండల అధ్యక్షులు బొర్ర నరేష్ కుమార్, జనసేనపార్టీ, అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, భారతీయ జనతా పార్టీ,అధ్యక్షులు ముత్యాల రాంబాబు, సి.పి.ఎం,పార్టీ నుండి కారం సుందరయ్య, సి.పి.ఎం, పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, పూనెం ప్రదీప్ కుమార్, మరియు అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, పత్రికా విలేకరులు పాల్గొనడం జరిగినది.

# పట్టణ ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం దిశగా మంత్రి సత్యకుమార్ చొరవ

-హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు తిక్కస్వామి నగర్‌లో మున్సిపల్ స్థల పరిశీలన
-ప్రజల సౌకర్యమే ప్రాధాన్యం.. హిందూ స్మశాన వాటికకు అనువైన స్థలంపై మంత్రి సత్యకుమార్ పరిశీలన
-ప్రతిపాదనలు సిద్ధం చేసి డీఎంఏకు పంపాలని మున్సిపల్ కమిషనర్‌కు మంత్రి ఆదేశం
-"గతంలో పరిశీలించిన స్థలం ప్రజలకు అనుకూలంగా లేదు.. అందుకే ప్రత్యామ్నాయంగా తిక్కస్వామి నగర్‌లో స్థలాన్ని పరిశీలించాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్
-"ధర్మవరం ప్రజలకు ఇబ్బందులు లేకుండా హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలన్నదే మా ఉద్దేశం -- మంత్రి సత్యకుమార్ యాదవ్"
-"ప్రజలకు అందుబాటు, రాకపోకలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని స్మశాన వాటికకు స్థలాన్ని పరిశీలించాం -- మంత్రి సత్యకుమార్ యాదవ్"



**సెప్టెంబర్ 16 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :--** ధర్మవరం పట్టణంలో హిందూ స్మశాన వాటికకు స్థల కొరత కారణంగా ప్రజలు శవసంస్కా రాల సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాంతంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా బుధవారం ధర్మవరం పట్టణంలోని తిక్కస్వామి నగర్ వద్ద ధర్మవరం మున్సిపల్ ఐడీఎస్ఎంటీ పరిధిలో ఉన్న స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ పరిశీలించారు. హిందూ స్మశాన వాటికకు తగిన స్థలం లేకపోవడంతో పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గతంలో మలినేనిపల్లి ప్రాంతంలోని డంప్‌యార్డ్ వద్ద స్మశాన వాటిక ఏర్పాటుకు స్థల పరిశీలన చేపట్టారు. అయితే పట్టణ ప్రజల రాకపోకలకు దూరంగా ఉండటం, ప్రజలకు అవసరమైన అందుబాటు మరియు సౌకర్యాల పరంగా అనుకూలంగా ఉండకపోవచ్చనే అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే పట్టణ ప్రజలకు మరింత అందుబాటులో ఉండే ప్రాంతంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు అవకాశం ఉన్న స్థలంగా తిక్కస్వామి నగర్ వద్ద ఉన్న మున్సిపల్ ఐడీఎస్ఎంటీ స్థలాన్ని మంత్రి పరిశీలించారు. స్థల విస్తీర్ణం, రాకపోకలకు అనుకూలత, భవిష్యత్ అవసరాలు, స్మశాన వాటిక ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఉన్న అవకాశాలను మంత్రి పరిశీలించారు. స్థల పరిశీలన అనంతరం హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు సంబంధించి అవసరమైన ప్రతిపాదనలను సమగ్రంగా సిద్ధం చేసి డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (డీఎంఏ) వారికి పంపించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని, అవసరమైన అనుమతులు మరియు తదుపరి చర్యలను వేగవంతం చేసి సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. పట్టణ ప్రజలకు అత్యంత అవసరమైన మౌలిక సదుపాయాల్లో భాగంగా హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో శవసంస్కారాలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా ఈ స్థల పరిశీలన చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు. గతంలో పరిశీలించిన స్థలంలోని ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, ప్రజలకు అందుబాటులో ఉండే ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక చొరో చూపుతున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధరల నియంత్రణకు అధికారులు, వ్యాపారులు సమన్వయంతో పనిచేయాలి






## బద్వేల్ ఆర్డీవో ఎ. చంద్ర మోహన్

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)** నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల, ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్డీవో ఎ. చంద్ర మోహన్ గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నిత్యావసరాల ధరల నియంత్రణ, మార్కెట్ పర్యవేక్షణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ, వ్యవసాయ శాఖ అధికారులు, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దార్, బద్వేల్, పోరుమామిళ్ల, మైదుకూరు ప్రాంతాల ఎంఎల్ఎస్ పాయింట్ డిప్యూటీ తహసిల్దార్లు, మార్కెటింగ్ శాఖ అధికారులు మరియు రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో చంద్ర మోహన్ గారు మాట్లాడుతూ.. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం వల్ల నిత్యావసర సరుకుల ధరల్లో వస్తున్న మార్పులను మార్కెట్‌లో నిరంతరం పర్య వేక్షించాలని అధికారులను ఆదేశించారు. వినియోగదారులపై అనవసరమైన ఆర్థిక భారం పడకుండా అన్ని వర్గాల వ్యాపా రులు, మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు:**
ప్రభుత్వం నిర్దేశించిన ధరలనే వ్యాపారులు పాటించాలని ఆర్డీవో స్పష్టం చేశారు. మార్కెట్‌లో సరుకుల కృత్రిమ కొరత సృష్టించినా, నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు విక్రయించినా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నిత్యావసర సరుకుల లభ్యత, ధరల పరిస్థితిపై సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ధరల నియంత్రణకు అవసరమైన క్షేత్రస్థాయి చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

## మాజీ ఎమ్మెల్యే బాబాజీరావు ను పరామర్శించిన వైసీపీ నేతలు



**తాళ్లపూడి , సెప్టెంబర్ 16, ప్రజాజ్యోతి న్యూస్** మాజీ హోంమంత్రి తానేటి వనిత తండ్రి మాజీ ఎమ్మెల్యే జొన్నకూటి బాబాజీరావు అస్వస్థతకు గురై రాజమండ్రిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై ఆయన కుమారుడు కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలనిఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి యాళ్ల బాబురావు, రాష్ట్ర వైసీపీ పబ్లిసిటీ వింగ్ ప్రధాన కార్యదర్శి గూడా విజయరాజు, వైసీపీ యువనాయకుడు జన్నిపల్లి మణికంఠ ఉన్నారు

## బద్వేలులో ఘనంగా ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు



**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబరు 16 (ప్రజాజ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బద్వేలు పట్టణంలో బుధవారం పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలిశెట్టి పవన్ ఆధ్వర్యంలో స్థానిక సీమాంక్ హాస్పిటల్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజారోగ్యం కోసం, రాష్ట్ర వైద్యరంగ ప్రగతి కోసం శ్రమిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఆయన మరింతగా రాణించాలని కోరారు. ఈ సేవా కార్యక్రమంలో సీమాంక్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ బీజేపీ నాయకులు దరిమిశెట్టి వెంకటసుబ్బయ్య, అశోక్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డిలతో పాటు పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలమూరు టిడిపి కార్యాలయంలో క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్ ల ముఖ్య సమావేశం.



**ఆలమూరు సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి):**కొత్తపేట నియోజకవర్గం,మండల కేంద్రం ఆలమూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద బుధవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈదల సత్తిబాబు అధ్యక్షతన క్లస్టర్ మరియు యూనిట్ ఇన్చార్జ్ ల సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, ప్రజా సమస్యలపై చర్చ, కార్యకర్తల సమన్వయం మరియు రాబోయే కార్యక్రమాల కార్యాచరణపై ముఖ్యంగా చర్చించబడింది. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ క్లస్టర్, యూనిట్ ఇన్చార్జ్ లు, ముఖ్య నాయకులు సమావేశానికి హాజరైనారు.

## పోషకాహార లోపాన్ని నివారిద్దాం,కొత్తపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ అధికారి గజలక్ష్మి.



**ఆలమూరు సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి):**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పోషణ్ 2026 ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతల్లో తరచూ నెలకొంటున్న పోషకాహార లోపాన్ని నివారిద్దామని కొత్తపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ అధికారి గజలక్ష్మి అన్నారు. పోషణ్ 2026 మాసోత్సవాలను పురస్కరించుకుని మండలంలోనున్న ఆలమూరు, నర్శిపూడి, చెముడులంక సెక్టార్ల పరిధిలోని పలు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. పోషకాహార లోపాన్ని నివారించేందుకు చిన్నారులకు బాలసంజీవినీ కిట్లు, బాలామృతం ప్యాకెట్లను అందజేస్తున్నామన్నారు. అలాగే బాలింతలు, గర్భిణులకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందిస్తున్నామన్నారు. దీంతోపాటు ప్రతి ఒక్కరు కూరగాయలు, పప్పు దినుసులు, మాంసకృతులు ఉండే ఆహార పదార్థాలను భుజించాలన్నారు. అలాగే అనునిత్యం లభించే మునగాకు కూరను క్రమం తప్పకుండా స్వీకరించాలని ఆమె సూచించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్లు పి.నాగ సత్యవేణి, బి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల హక్కులు ఉద్యోగ భద్రత కల్పించాలి

## బాపట్ల ఆర్టీసీ డిపో వద్ద ఏపీ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**బాపట్ల సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్‌కు ఉద్యోగ భద్రతతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సంక్షేమ సౌకర్యాలు, కార్మిక హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏపీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏపీ ఎస్‌డబ్ల్యూఎఫ్) బాపట్ల జిల్లా కార్యదర్శి బి.తిరుమలరెడ్డి కోరారు. ఏపీ ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం బాపట్ల ఆర్టీసీ డిపో వద్ద ఆయన జెండాను ఆవిష్కరించారు.ఫెడరేషన్ ఆవిర్భవించి 47 సంవత్సరాలు పూర్తయి 48వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఫెడరేషన్ నిరంతరం పోరాడుతోందన్నారు.ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించకుండా ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని, ఆర్టీసీ స్థలాలు, ఇతర ఆస్తులను ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగించాలని తిరుమల రెడ్డి కోరారు. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూనే కార్మికుల ప్రయోజనాలను కాపాడాలని అన్నారు.సీఐటీయూ బాపట్ల జిల్లా కార్యదర్శి ఎన్.బాబురావు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ తదితర సంక్షేమ సౌకర్యాలు సక్రమంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయడంతో పాటు ఆర్టీసీ ఆస్తులను ప్రైవేటీకరణ చేయకుండా కాపాడాలని అన్నారు.కార్యక్రమంలో ఏపీ ఎస్‌డబ్ల్యూఎఫ్ గౌరవాధ్యక్షులు సత్యనారాయణ, సీఐటీయూ శరత్, బాపట్ల పట్టణ నాయకులు, ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# పేద ,మధ్య తరగతి వర్గాల ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

- ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- కష్టకాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ది పొందుతున్న వేలాది కుటుంబాలు
- ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి ,మాజీ ఎంపీపీ కూన ప్రమీల







**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి ,మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. పొందూరు మండలంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరైన లబ్దిదారులకు ఆమె చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ మేరకు పొందూరు పట్టణానికి చెందిన రాంబిల్లి లోకేష్ రూ.96,390 , ధర్మపురం గ్రామానికి చెందిన పైడిరాజు రూ.1,24,672, కింతలి గ్రామానికి చెందిన పైడి పెద్ది విద్యాసాగర్ కు రూ.74,634, సింగూరి అంబడు రూ.31,879, లైదాం గ్రామానికి చెందిన కొల్లి వేణమ్మ 67,912, దల్లిపేట దల్లి శ్రీనివాస రావుకు రూ.20,000 , తోలాపి గ్రామానికి చెందిన పొన్నాడ లలిత రూ.54,795 ,రాపాక గ్రామానికి చెందిన పోతురాజు శ్రీనివాస రావు కు రూ.41,084,డబ్బాడ అప్పారావు 40,000 ,కొంచాడ పాపాలు రూ.34873, కొంచాడ జయలక్ష్మీ తో పాటు పలువురు లబ్దిదారులకు ఆమె స్వయంగా సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును అందజేసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కష్టకాలంలో ఉన్న నిరుపేదలకు ఎంతో ఉపయుక్తకరం అని అన్నారు.అనారోగ్యం ,ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోకుండా ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అత్యంత శ్రద్ధతో అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ,అర్హులైన ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ వారి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కూన రవికుమార్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటికే నియోజకవర్గంలో వేలాది కుటుంబాలు లబ్ది పొందాయని ,భవిష్యత్ లో కూడా అర్హులైన ప్రతీ కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ,ఎంపీటీసీ అనకాపల్లి వాణి , కాలేపు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# వరుసగా ఐదోసారి వినాయకుని లడ్డు ని దక్కించుకున్నజర్నలిస్ట్ గుమ్మనూరు నాగార్జున కుటుంబం



**గుంతకల్లు సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని భాగ్యనగర్ కొత్త కొట్టాల, కేకేఎల్ యూత్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో వరుసగా కని విని ఎరగని రీతిలో ఐదవ సారి పార్వతి తనయుడు గణనాథుని, లడ్డూని వేలం పాటలో 20000 రూపాయలకు, జాతీయ మానవ హక్కుల సమితి రాయలసీమ జోనల్ అధ్యక్షులు, మరియు జర్నలిస్ట్ గుమ్మనూరు నాగార్జున కుటుంబ సభ్యులు, ఈ సందర్భంగా గుమ్మనూరు నాగార్జున, గుమ్మనూరు జయ కుమారి, గుమ్మనూరు తరుణ్ కృష్ణ, మాట్లాడుతూ ఈ సంవత్సరంతో వరుసగా ఐదోసారి గణనాథుని యొక్క దివ్య ప్రసాదమైన లడ్డూని దక్కించుకోవడం జరిగిందని, సదా ఆ గణనాథుని సేవలో ఎల్లప్పుడూ ఉంటామని, పార్వతి పుత్రుడైన వినాయకుని చల్లని ఆశీస్సులు మా పైన ఎల్లవేళల ఉండాలని, ఆ గణనాథుని ఆశీస్సుల వల్లే, గత నాలుగు సార్లు, దాదాపుగా 30, 40, 50 వేల రూపాయలలో లడ్డూని దక్కించుకోవడం జరిగిందని, కానీ ఐదోసారి గణనాథుని దివ్య ఆశీస్సుల వల్ల 20వేల రూపాయలకే దివ్య ప్రసాదాన్ని సొంతం చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. మరియు ఆ గణనాథుని యొక్క దివ్య ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని, ప్రజలంద రూ సుఖసంతోషాలతో, అందరూ కలిసిమెలిసి కలిసికట్టుగా, రాగద్వేషాలు లేకుండా, జీవించాలని ఆ గణనాథుని గుమ్మనూరు కుటుంబ సభ్యులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కేకేఎల్ కమిటీ సభ్యులు హరి, కిట్టు, పరశి, సాయి కుశల్, మంజు, మరియు భక్త మహాశయులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలో గణనాథులు ఘనంగా వినాయక నిమజ్జనం

## భక్తిశ్రద్ధలతో 157 విగ్రహాల ఊరేగింపు



**బేతంచెర్ల:సెప్టెంబర్16(ప్రజా జ్యోతి)** వినాయక చవితి వేడుకల్లో భాగంగా బేతంచెర్ల మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన 157 వినాయక విగ్రహాలను భక్తులు నిమజ్జనానికి తరలించారు.ఆర్.ఎస్. రంగాపురం, సిమెంట్‌నగర్, శంకలాపురం, సీతారామాపురం, ముద్దవరం, ముసలాయిచెరువు, బుగ్గానిపల్లె, బలపాలపల్లె తదితర గ్రామాల్లో నిమజ్జన వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రంగులు చల్లుకుంటూ, డప్పులు, బ్యాండ్ మేళాల నడుమ నృత్యాలు చేస్తూ సందడి చేశారు. బాణసంచా పేలుళ్లతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ నినాదాలు చేస్తూ గణనాథుడిని సాగనంపారు. నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. సీఐ డి. వెంకటేశ్వరరావు, ఎస్సై రమేష్‌బాబు సమక్షంలో గ్రామాల్లో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. నిమజ్జన మార్గాల్లో పోలీసులు పర్యవేక్షిస్తూ వేడుకలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టారు.కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ,రఫి ,సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ మండపాలు నిమజ్జన ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు



**బాపట్ల సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గణేష్ చతుర్థి వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లావ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు గణేష్ మండపాలు, నిమజ్జన ప్రాంతాలను పోలీసు అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.జిల్లాలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద నిర్వాహకులకు భద్రతా సూచనలు అందిస్తూ, సీసీ కెమెరాలు, అగ్నిమాపక పరికరాలు, ఇసుక బకెట్లు, విద్యుత్ కనెక్షన్లను పరిశీలిస్తున్నారు. రాత్రివేళల్లో ఎలాంటి దొంగతనాలు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా బీట్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తున్నారు.బాపట్ల జిల్లాలో సముద్ర తీర, నదీ పరివాహక ప్రాంతాలు ఎక్కువగా ఉండటంతో ఇతర ప్రాంతాలు, పక్క జిల్లాల నుంచి కూడా నిమజ్జనానికి భక్తులు వచ్చే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. దీంతో నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో అదనపు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు.పోలీసులు చేపడుతున్న ముందస్తు భద్రతా చర్యలకు మండపాల నిర్వాహకులు, భక్తులు సహకరించి ప్రశాంతంగా గణేష్ వేడుకలు నిర్వహించుకోవాలని ఎస్పీ సూచించారు.

## పెద్దపూజర్లలో ఘనంగా లడ్డు వేలం పాట

రూ.80 వేలకు గణేష్ లడ్డు.. సీఎస్ యూత్ సొంతం



**ప్యాపిలి, సెప్టెంబర్ 16 ( ప్రజాజ్యోతి) న్యూస్** ప్యాపిలి మండలం పెద్దపూజర్ల గ్రామంలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన గణేష్ లడ్డు వేలం పాట ఉత్సాహభరితంగా జరిగింది. వినాయకుని పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన ఈ వేలం పాటలో గ్రామస్థులు, భక్తులు ఆసక్తిగా పాల్గొన్నారు.లడ్డు వేలం పాట ప్రారంభం నుంచి గ్రామస్థుల్లో ఉత్సాహం కనిపించింది. లడ్డును దక్కించుకునేందుకు పలువురు పోటీపడగా వేలం పాట సందడిగా సాగింది. చివరకు గణేష్ లడ్డు రూ.80,000లకు సీఎస్ యూత్ సొంతం చేసుకుంది.లడ్డు వేలం పాట సందర్భంగా గ్రామస్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. వేలం పూర్తయ్యే వరకు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గణేష్ లడ్డు రూ.80 వేలకు వేలం కావడం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.వినాయక చవితి సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా లడ్డు వేలం పాటను కూడా నిర్వహించారు. గ్రామస్థులు, యువత సమన్వయంతో కార్యక్రమం సజావుగా సాగింది. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, గ్రామస్థులు గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. లడ్డు వేలం పాటలో ఉత్సాహంగా పాల్గొన్న గ్రామస్థులు, యువతకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. దీంతో పెద్దపూజర్లలో వినాయక చవితి వేడుకలు సందడిగా కొనసాగాయి.

## మాజీ సీఎం వైఎస్ జగన్ ని కలిసిన నగరి శ్రీకాంత్



**దువ్వూరు, సెప్టెంబర్ 16 ( ప్రజా జ్యోతి )** తాడేపల్లి (విజయవాడ ) మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నివాసంలో దువ్వూరు మండలం ఇడమడక గ్రామ వైస్సార్సీపీ నాయకులు నగరి శ్రీకాంత్ మరియు వారి కుటుంబ సభ్యులు బుధవారం వైఎస్ జగన్ ను కలిశారు.

## హనుమేష్ నగర్‌లో పాఠశాల స్టోర్ రూమ్‌లో అగ్ని ప్రమాదం



**గుంతకల్లు సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని హనుమేష్ నగర్‌లోని మహాత్మా గాంధీ పురపాలక ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. దీంతో పాఠశాలలోని స్టోర్ రూమ్‌లో ఉన్న సామగ్రి పూర్తిగా దగ్ధమైనట్లు సమాచారం. అగ్ని ప్రమాదం విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు మరింత వ్యాపించకుండా నివారణ చర్యలు చేపట్టారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు తెలుస్తోంది. ఘటనకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# గంగమ్మ ఒడికి...గణనాథుడు





## దువ్వూరులో వైభవంగా... గణేష్ నిమజ్జనోత్సవం

### బుధవారం రోజు 92 విగ్రహాలు నిమజ్జనం

**దువ్వూరు,సెప్టెంబర్16 (ప్రజా జ్యోతి)** మూడు రోజుల పాటు భక్తుల చేత పూజలందుకున్న విఘ్న వినాయకుడు బుధవారం గంగమ్మ ఒడికి చేరాడు.దువ్వూరు పట్టణంలో గణేశ్ నిమజ్జనోత్సవ సంబరం అంబరాన్ని తాకింది. శోభాయాత్ర కనులపండుగా సాగింది. జై బోలో మహారాజ్ కి జై... గణపతి బొప్పా మోరియా.. నినాదాలు మిన్నంటగా...కేరళ డ్రమ్స్ హుషారెత్తించగా.. కోలాటాలు..చెక్కభజనలు ఆకట్టుకున్నాయి. దువ్వూరు మండల వ్యాప్తంగా నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఉత్సాహంగా సాగిన శోభాయాత్రల్లో డప్పు చప్పుళ్లకనుగుణంగా యువతీ యువకులు నృత్యాలు చేశారు.యువకుకు మహిళ వేశాధారణ అలరించారు. అమ్మవారి శాల వీధి ప్రజలు వినాయక నిమజ్జానికి ఎద్దుల బండి లో బయలుదేరారు. నిమజ్జనానికి తరలివెళ్తున్న విగ్రహాలకు రోడ్లకు ఇరువైపులా ఉన్న భక్తులు పూజలు చేశారు. వనం వీధి వినాయక లడ్డు వేలం పాటలో పసల బాలుడు 75,000 రూపాయలు, నోట్ల కట్టల ధండ పసల చిన్న వీరయ్య లక్ష రూపాయలు పాడారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బద్వేల్ పట్టణంలో విద్యుత్ కోతలను వెంటనే అరికట్టాలి

## బద్వేల్ డీవైఎఫ్ఐ పట్టణ కమిటీ డిమాండ్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణంలో తరచూ జరుగుతున్న విద్యుత్ కోతలను వెంటనే అరికట్టాలని డీవైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. వినతి పత్రం స్వీకరించేందుకు అధికారులు అందుబాటులో లేకపోవడంతో నిరసనగా వినాయకుడికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్కే ఆదిల్ మాట్లాడుతూ.. బద్వేల్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యను ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. ఈ మధ్యకాలంలో పట్టణంలో తరచూ విద్యుత్ కోతలు జరుగుతున్నాయని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో విద్యార్థులు చదువుకునే సమయంలో, చిన్న వ్యాపారాలు నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఎందుకు పోతుందని అధికారులను అడిగితే ప్రధాన సరఫరా నిలిచిపోయిందని చెబుతున్నారని, అసలు ప్రధాన సరఫరా ఎందుకు పదేపదే నిలిచిపోతుందని ప్రశ్నించారు. లోపం ఎక్కడ ఉందో, పంపిణీ కేంద్రాల్లోనా, పరివర్తకాల్లోనా, విద్యుత్ తీగల సామర్థ్యం సరిపోకనా, లేక నిర్వహణ లోపమా అనేది ప్రజలకు స్పష్టంగా చెప్పాలన్నారు. ప్రధాన సరఫరా నిలిచిపోయిందనే ఒక్క మాటతో సమస్యను దాటవేయడం సరికాదన్నారు. ప్రజలు ప్రతి నెలా విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారని, కాబట్టి నాణ్యమైన, నమ్మకమైన విద్యుత్ సరఫరా అందించాల్సిన బాధ్యత విద్యుత్ శాఖపై ఉందన్నారు. ఇది ఏ ఒక్కరి సమస్యో కాదని, బద్వేల్ పట్టణ ప్రజలందరి సమస్య అని, కాబట్టి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ


కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి సుధాకర్, ఖాదర్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పాలగెడ్డలో జాఫ్రా సాగుకు శ్రీకారం

**--పాలగెడ్డ రైతులకు జీవనోపాధికి కొత్త బాట.**

**--17 మంది రైతులకు 4,080 జాఫ్రా మొక్కల పంపిణీ.**

**--మూడేళ్ల పాటు సాగు,సంరక్షణకు రూ.28.05 లక్షల ఆర్థిక సాయం.**

**--ఒక్కో రైతుకు రూ.1.65 లక్షల మేర ప్రభుత్వ సహాయం.**

**--రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి :ఎంపీటీసీ కరకా వెంకటరమణ.**



**మోతిగూడెం ప్రజాజ్యోతి సెప్టెంబర్ 16 :**గ్రామీణ రైతులకు దీర్ఘకాలిక జీవనోపాధి కల్పించే లక్ష్యంతో వీబీ-జీ రామ్ జీ పథకం కింద బొడ్డగండి పంచాయతీ పరిధిలోని పాలగెడ్డ గ్రామంలో జాఫ్రా మొక్కల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీటీసీ కరకా వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు మొక్కలను అందజేశారు. గ్రామంలోని 17 మంది రైతులను ఎంపిక చేసి ఒక్కొక్కరికి7 ఎకరం చొప్పున మొత్తం 17 ఎకరాల్లో జాఫ్రా సాగు చేపట్టేందుకు అవకాశం కల్పించారు. ఒక్కో ఎకరానికి 240 మొక్కల చొప్పున మొత్తం 4,080 జాఫ్రా మొక్కలను పంపిణీ చేశారు. మొక్కల పంపిణీతో పాటు మూడు సంవత్సరాల పాటు సాగు, సంరక్షణకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుంది. ఒక్కో రైతుకు సుమారు రూ.1.65 లక్షల చొప్పున, మొత్తం 17 మంది రైతులకు దాదాపు రూ.28.05 లక్షల మేర ఆర్థిక సహాయం అందనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కరకా వెంకటరమణ మాట్లాడుతూ.. రైతులకు తాత్కాలిక ఉపాధితో పాటు దీర్ఘకాలిక ఆదాయ వనరులు కల్పించడమే ఇటువంటి కార్యక్రమాల ఉద్దేశమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మొక్కలు, ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని జాఫ్రా సాగును విజయవంతం చేయాలని రైతులకు సూచించారు. మొక్కలు నాటిన అనంతరం వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.17 ఎకరాల్లో ఒకేసారి 4,080 జాఫ్రా మొక్కల సాగుకు శ్రీకారం చుట్టడం సంతోషకరమైన పరిణామమన్నారు. భవిష్యత్తులో మరింత మంది రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నాగ్ జయదాస్, తెదేపా నాయకులు మందపాటి రాజు, బొల్లి రాజు, మహిళలు, రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వం మూడు సంవత్సరాల పాటు సాగు, సంరక్షణకు ఆర్థిక సహాయం అందించే అవకాశం కల్పించడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# ఓటర్లకు ఇబ్బంది లేకుండా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు



**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 16. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. రానున్న స్థానిక సంస్థల ఎం.పీ.టీ.సీ, జడ్పీ.టీ.సీఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రమైన అనంతగిరి మండల ఎం.పీడీ.వో కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులపై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఎం.పీ.డీ.వో ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో అనంతగిరి మండల పరిశీలకులు ఎస్. సన్యాసిరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.సందర్భంగా ఎం.పీ.డీ.వో పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను ప్రదర్శించారు. మండల వ్యాప్తంగా మొత్తం 38,682 మంది ఓటర్లకు గాను 49. పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించినట్లు అధికారులు తెలిపారు. దీని ప్రకారం సగటున ఒక్కో కేంద్రానికి 755 మంది ఓటర్లు రానున్నారు.సమావేశంలో అఖిలపక్షం సభ్యులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఉన్న కేంద్రాలకు అదనంగా ఓటర్లు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ముఖ్యంగా గిరిజన గ్రామాల ప్రజల సౌకర్యార్థం కొత్త కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. దూరంగా ఉన్న పోలింగ్ కేంద్రాలను ఓటర్లకు అందుబాటులోకి తీసుకురావాలని ఓటరుకు ఇబ్బంది కలగకుండా, అత్యంత పారదర్శకంగా పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే చర్యలు

**--ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల అవగాహన**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాదాలకు కారణమైతే చట్టపరమైన చర్యలు తప్పవని కాకినాడ ట్రాఫిక్-1 పోలీసులు హెచ్చరించారు.జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు,అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎం కిషోర్ కుమార్ సారథ్యంలో బుధవారం జగన్నాథపురంలోని ఆటో స్టాండ్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.పెద్దలను 3ం1 పరిమితికి మించి ఆటోలో ఎక్కించుకోరాదని సూచించారు.పాఠశాల విద్యార్థులను 6ం1 పరిమితికి మించి తరలించకూడదని స్పష్టం చేశారు.ఆటో వెనుక భాగంలో,డ్రైవర్‌కు ఇరువైపులా ప్రయాణికులను కూర్చోబెట్టుకుని ప్రయాణించరాదని తెలిపారు.డ్రైవర్‌కు కుడివైపు ఉన్న డోర్‌ను ఎల్లప్పుడూ మూసి ఉంచాలని,ఇరువైపులా వెనుక వీక్షణ అద్దాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.అతివేగంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతుందని పోలీసులు తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించే ఆటో డ్రైవర్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 సీఐ ఎన్ రమేష్,టీఎస్ఐ సీహెచ్ బోసుబాబు,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుంతకల్లు --బోధన్ మెమూ ప్యాసింజర్‌లో నీటి కష్టాలు

**బాత్రూమ్‌లు, చేతులు కడుక్కునే కొళాయిల్లో నీరు లేక ప్రయాణికుల ఇబ్బందులు**




**గుంతకల్లు సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నుంచి బోధన్‌కు వెళ్లే మెమూ ప్యాసింజర్ రైలులో ప్రయాణికులకు నీటి సమస్య తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. రైలులోని బాత్రూమ్‌లలో, చేతులు కడుక్కునే కొళాయిల్లో నీరు అందుబాటులో లేకపోవడం తో ప్రయాణికులు ఇబ్బందు లు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు బాత్రూమ్‌లను వినియోగిం చుకునే సమయంలో నీరు లేక తీవ్ర అవస్థలు పడాల్సి వచ్చిందని ప్రయాణికులు వాపోయారు. రైలులో కనీస వసతులు సక్రమంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ప్రయాణికుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు వెంటనే స్పందించి, రైలు బయలుదేరే ముందు బాత్రూమ్‌లు, నీటి కొళాయిల్లో నీటి సరఫరాను తనిఖీ చేయడంలో రైల్వే అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నారు. రైల్వే అధికారులు ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు.


## 50 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సౌకర్యాలు

**ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు ఏర్పాట్లు..**

**రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో సమావేశం**



**బేతంచెర్ల, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** బేతంచెర్ల మండలంలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని 50 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో ఫజిల్ రహిమాన్ తెలిపారు.బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని 50 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్లకు కల్పించాల్సిన సౌకర్యాలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు.మండల పరిధిలోని 15 ఎంపీటీసీ స్థానాలు, ఒక జెడ్పీటీసీ స్థానానికి సంబంధించిన పోలింగ్ కేంద్రాల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అధికారులు వివరించారు. పోలింగ్ కేంద్రాల విషయంలో ఏవైనా అభ్యంతరాలు, సూచనలు లేదా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో సూచించారు. ప్రజలకు, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు సహకరించాలని రాజకీయ పార్టీల నాయకులను కోరారు.ఎన్నికల రోజున ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉంచుతామని ఫజిల్ రహిమాన్ తెలిపారు. తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ఇతర అవసరమైన సౌకర్యాలను పరిశీలించి, లోటుపాట్లు ఉంటే వాటిని సరిచేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పరస్పరం సహకరించాలని ఆయన కోరారు.మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ముందుగానే పరిశీలించి అవసరమైన సదుపాయాలపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాజకీయ పార్టీల నుంచి వచ్చే సూచనలు, అభ్యంతరాలను పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్, శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య, బిజెపి నాయకుడు రమేష్ రాయల్ , వైయస్సార్ కన్వీనర్ తిరుమలేశ్ రెడ్డి ఎల్లయ్య అంబాపురం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ఏఎస్ఎఫ్ నాయకుడు ఉదయ్ వివిధ రాజకీయ నాయుకులు పాల్గొన్నారు




# శ్రీహరి కొడుకు మేఘాంశ్ 'ఆస్మాన్' టీజర్ వచ్చేసింది.!

టాలీవుడ్ దివంగత నటుడు శ్రీహరి తనయుడిగా సినీరంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి శ్రమిస్తున్న యువ నటుడు మేఘాంశ్ శ్రీహరి తాజాగా మరో కొత్త చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన 'ఆస్మాన్' సినిమా టీజర్ ప్రస్తుతం సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. విభిన్నమైన కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. శ్రీ క్లీంకార సెల్యూలాయిడ్ పతాకంపై శ్రీమతి కొండారు శ్రీనివాసరావు సమర్పణలో కొండారు వెంకటేష్, శ్రీకాంత్ మన్నెం సంయుక్తంగా ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రామ్ నందన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు మోషన్ పోస్టర్లు ఇప్పటికే మంచి బజ్ సృష్టించగా, తాజాగా హీరో మేఘాంశ్ శ్రీహరి జన్మదినం సందర్భంగా విడుదలైన టీజర్ సినిమా స్థాయిని మరింత పెంచేలా ఉంది. టీజర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా, ఒక మిస్టరీ థ్రిల్లర్‌లా సాగింది. ముఖ్యంగా టీజర్‌లో వినిపించిన డైలాగ్స్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. "మీరు ఇప్పుడు గొంగలి పురుగు దశలో ఉన్నారు.. అది దాటి సీతాకోక చిలుక దశలోకి మారాలి.. దానికి మార్గం నేనే.. మీరందరూ కూడా కనిపించే చీకట్లో ఉన్నారు.. అదే నిజం" అంటూ హీరో చెప్పిన వాయిస్ ఓవర్ మరియు డైలాగ్స్ సినిమాలోని డెప్త్‌ను తెలియజేస్తున్నాయి. కేవలం డైలాగ్స్ మాత్రమే కాకుండా, టీజర్‌లోని విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్, అలాగే ఎమోషనల్ లేయర్స్ ప్రేక్షకులను కట్టిపడేసేలా డిజైన్ చేశారు. అన్ని వర్గాల ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా ఉన్న ఈ గ్లింప్స్‌లో మేఘాంశ్ శ్రీహరి సరికొత్త మేకోవర్‌లో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. సాంకేతిక నిపుణుల పనితీరు కూడా ఈ సినిమాకు ప్రధాన బలంగా మారనుంది. ప్రశాంత్ ఆర్ విహారి అందిస్తున్న నేపథ్య సంగీతం, షోయబ్ సినిమాటోగ్రఫీ టీజర్‌కే హైలైట్‌గా నిలిచాయి. పూర్తి స్థాయి యాక్షన్ మరియు ఎమోషనల్ హంగులతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ మరియు అరబిక్ భాషల్లోనూ పాన్-ఇండియా స్థాయిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో మేఘాంశ్ శ్రీహరి సరసన రాయంచ నటిస్తుండగా.. రవివర్మ, కమల్, కేశవ్ దీపక్, నిఖిల్, రాజశేఖర్, పద్మిని, ప్రేరణ గ్యాంగ్, సంతోష్, రమణ, కుమార్, మరియు ప్రముఖ నటుడు సత్యరాజ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ క్లీంకార సెల్యూలాయిడ్ బ్యానర్ వ్యవహరిస్తుండగా, శ్రీమతి కొండారు శ్రీనివాసరావు సమర్పిస్తున్నారు. కొండారు వెంకటేష్, మన్నెం శ్రీకాంత్ నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా, రామ్‌నందన్ దర్శకత్వం వహిస్తున్నారు. షోయబ్ కెమెరా బాధ్యతలు నిర్వర్తించగా, మణికంఠ ఆర్ట్ డైరెక్టర్‌గా, స్వప్న కొండారు సీఈవోగా సేవలందిస్తున్నారు. నరేష్ ఎడిటర్‌గా, ప్రశాంత్ ఆర్ విహారి సంగీత దర్శకుడిగా పనిచేస్తుండగా, ధని ఏలె పోస్టర్ డిజైనర్‌గా వ్యవహరించారు. పీఆర్వో బాధ్యతలను నాయుడు -- ఫణి చూసుకుంటున్నారు.

## 'ఎల్లమ్మ' సినిమాలో హీరోయిన్‌గా 'రోమాంచకం' బ్యూటీ?

టాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్‌లలో ఒకటైన 'ఎల్లమ్మ' సినిమాకు సంబంధించి ఓ క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. టాలెంటెడ్ డైరెక్టర్ వేణు ఎల్దండి దర్శకత్వంలో, రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ భారీ చిత్రంలో హీరోయిన్‌గా యువ నటి అనంతిక సనిల్‌కుమార్ నటించబోతున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ త్వరలోనే అధికారికంగా ప్రకటించబోతున్నట్లు సమాచారం. 'బలగం' వంటి ఎమోషనల్ అండ్ సక్సెస్ ఫుల్ సినిమా తర్వాత వేణు ఎల్దండి తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్పై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో నాయిక పాత్రకు తగినట్టుగా అనంతిక సనిల్‌కుమార్‌ను ఎంపిక చేసినట్లు సమాచారం. నటనకు ఆస్కారం ఉన్న ఈ పాత్రలో ఆమె తన పెర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను మెప్పించనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం షూటింగ్ వేగంగా జరుపుకుంటున్న ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్‌లను త్వరలోనే మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారు.



## వరుస విజయాలతో బాక్సాఫీస్ క్వీన్‌గా మమిత బైజు.. ఏడాదిలోపే రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరి సంచలనం!



మలయాళ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చి అతి తక్కువ కాలంలోనే టాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా సౌత్ ఇండియా అంతటా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటీమణులలో మమిత బైజు ఒకరు. గడిచిన ఏడాది కాలంలో ఆమె నటించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద వరుస విజయాలను నమోదు చేయడమే కాకుండా, ఏకంగా రూ. 1000 కోట్ల కలెక్షన్ల మార్క్‌ను దాటడం విశేషం. కేవలం సహజమైన నటనతోనే కాకుండా తనదైన ప్రత్యేక శైలితో యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్న ఈ యంగ్ హీరోయిన్, ప్రస్తుతం సౌత్ సినిమా పరిశ్రమలో మోస్ట్ వాంటెడ్ నటిగా దూసుకుపోతున్నారు.కొత్త సినిమాలు చూడండి కేరళలోని కొట్టాయంకు చెందిన మమిత బైజు 2016లో విడుదలైన 'పావడ' చిత్రంతో చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ తర్వాత పలు చిత్రాల్లో కీలక పాత్రలు పోషించినప్పటికీ, 'ప్రేమలు' సినిమా ఆమె కెరీర్‌ను పూర్తిగా మలుపు తిప్పింది. ఆ చిత్రంలోని 'రీను' పాత్రతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో కూడా ఆమె బలమైన స్థానం సంపాదించుకున్నారు. ఆ తర్వాత ఆమె నటించిన ప్రతి సినిమా బాక్సాఫీస్ వద్ద అఖండ విజయాన్ని సొంతం చేసుకోవడం గమనార్హం. ఇక గత ఏడాది కాలంలో మమిత బైజు నటించిన సినిమాల బాక్సాఫీస్ సునామీ చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. విజయ్ సరసన నటించిన సినిమా ఏకంగా రూ. 300 కోట్లకు పైగా వసూలు చేయగా, ప్రదీప్ రంగనాథన్‌తో చేసిన చిత్రం రూ. 100 కోట్లు రాబట్టింది. అలాగే సూర్య నటిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రం రూ. 260 కోట్లు, ధనుష్‌తో కలిసి నటించిన 'కర' సినిమా రూ. 55 కోట్లు సాధించాయి. మరోవైపు థియేటర్లలో దూసుకుపోతున్న 'బెత్లహోమ్ కుటుంబ యూనిట్' ఇప్పటికే రూ. 310 కోట్లకు పైగా వసూళ్లతో బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. ఇలా కేవలం 12 నెలల వ్యవధిలోనే ఆమె నటించిన చిత్రాలు సుమారు రూ. 1000 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచాయి. ఏ పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేసి, ఎంతో ఆత్మవిశ్వాసంతో నటించడంలో మమిత బైజు దిట్ట. ఏ పాత్రను ఎంచుకున్నా దానికి పూర్తి న్యాయం చేయడం ఆమె ప్రత్యేకత. అందుకే రోజురోజుకూ ఆమెకు ఫ్యాన్ ఫాలోవర్స్ భారీగా పెరిగిపోతున్నారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న మమిత బైజు రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుతమైన ప్రాజెక్ట్‌లతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.


## విజయ్ సేతుపతి 'బత్తా' టీజర్ విడుదల.. వింటేజ్ లుక్‌లో అదరగొట్టిన మక్కల్

కోలీవుడ్ స్టార్ హీరో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తాజా చిత్రం 'బత్తా' తాజాగా ఈ సినిమాకు సంబంధించిన టీజర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'నడువుల కొంచెం పక్కతా కానుమ్మ?', 'సీతకాతి' వంటి విభిన్న చిత్రాల తర్వాత విజయ్ సేతుపతి, దర్శకుడు బాలాజీ తరుణీధరన్ కాంబినేషన్‌లో వస్తున్న మూడో సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి.వీశీజఅవం పూర్తిగా 1960ల నాటి వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడికల్ యాక్షన్ మరియు ఎమోషనల్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి సరసన 'జై భీమ్' ఫేమ్ లిజో మోల్ జోస్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక ఈ సినిమాకు సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తుండగా, ఇటీవల విడుదలైన 'మగలే' అనే తండ్రీకూతుళ్ల భావోద్వేగ పాట ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రముఖ దర్శకుడు అట్లీ ఈ చిత్రాన్ని ప్రెజెంట్ చేస్తుండటం విశేషం. విజయ్ సేతుపతి వింటేజ్ లుక్‌లో బీడీ కాలుస్తూ చాలా డిఫరెంట్ స్టైల్‌లో కనిపిస్తున్న ఈ సినిమా టీజర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచేసింది. ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు.




# హనుమాన్ అంశ్ తెలుగు వర్షన్ వాయిదా.. అసలు కారణమిదే

బాలీవుడ్‌లో సూపర్ హిట్‌గా నిలిచిన మూవీ హనుమాన్ అంశ్. ఈ మూవీ అక్కడ హిట్ కావడంతో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ సినిమా విడుదల హక్కులను డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ తీసుకున్నారు. అంతేకాకుండా ఈనెల 15న తెలుగు టీజర్ రిలీజ్ చేస్తామని ప్రకటించారు. కానీ అలాంటిదేం జరగలేదు. దీంతో సినీ ప్రియుల్లో ఈ మూవీ రిలీజ్‌పై సందిగ్ధత నెలకొంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన అప్‌డేట్ వచ్చింది. తెలుగు రిలీజ్ ఈ నెల 18న కావడం లేదని ప్రముఖ ఓవర్‌సీస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ప్రత్యంగిరా సినిమాస్ ప్రకటించింది. అందుకు గల కారణాన్ని సైతం వెల్లడించింది. తెలుగు వర్షన్ డబ్బింగ్ పనులు పూర్తి కాలేదని తెలిపింది. అందువల్లే హనుమాన్ అంశ్ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే కొత్త రిలీజ్ తేదీని ప్రకటిస్తామని పేర్కొంది. కాగా.. త్రివిక్రమ్ తెలుగులో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తోంది. ?అయితే ఆయన ఈ డీల్ నుంచి తప్పుకోవడం వల్లే విడుదల ఆగిపోయిందని వార్తలొచ్చాయి. కానీ తాజాగా డబ్బింగ్ పనుల వల్లే రిలీజ్ కావడం లేదని ప్రకటించారు. దీంతో తెలుగు రిలీజ్‌పై ఉన్న సస్పెన్స్‌కు తెరపడింది. ఈ చిత్రానికి విశాల్ చతుర్వేది దర్శకత్వం వహించారు. ఈ మూవీ బాలీవుడ్‌లో రూ.200 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది.





Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,